పేజీలు :12
వెల :5/-

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

# మీడియా టుడే

మన మీడియా - మన సమాజం

AWJA NEWS · N 24 NEWS · MEDIA TODAY

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 | సంచిక : 167 | బుధవారం 1-4-2026 | పేజీలు 12 | వెల 5/-


## హోర్ముజ్‌ను వదిలేసి..
# యుద్ధం ఆపేస్తే?

**ముందుగా అనుకున్నట్లుగా నాలుగైదు వారాల్లో పూర్తవని యుద్ధం**

**హోర్ముజ్‌ను తెరవడానికి క్లిష్టమైన,భారీ ఆపరేషన్ చేపట్టాల్సిన పరిస్థితి**

**అమెరికా అధ్యక్షుడు ట్రంప్ యోచన**



**వాషింగ్టన్, మార్చి 31: మీడియా టుడే**
యుద్ధం సుదీర్ఘంగా కొనసాగుతుండటంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అసహనంతో ఉన్నారా? హోర్ముజ్ జలసంధిని తెరిచేందుకు క్లిష్టమైన, భారీ స్థాయి దాడులు తప్పవని, దానితో యుద్ధం సుదీర్ఘకాలం చేయాల్సి వస్తుందని భావిస్తున్నారా? ఈ క్రమంలో హోర్ముజ్ పరిస్థితిని అలాగే వదిలేసి, యుద్ధాన్ని నిలిపివేయాలని భావిస్తున్నారా?.. ప్రస్తుతం ట్రంప్ ఇదే ఆలోచనలో ఉన్నారని అమెరికా పత్రిక వాల్‌స్ట్రీట్ జర్నల్ పేర్కొంది. ట్రంప్ సహాయకులు, ఉన్నతాధికారులను ఉటంకిస్తూ, కొన్ని రోజులుగా ట్రంప్ చేస్తు న్న వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ.. ఈ మేరకు కథనం ప్ర చురించింది. ఆ కథనం ప్రకారం.. ఇరాన్‌పై యుద్ధం నాలుగు నుంచి ఆరు వారాల్లో ముగుస్తుందని ట్రంప్ భావించారు. యుద్ధం మొదలై నాలుగు వారాలు దాటింది. ఇప్పట్లో ముగిసే పరిస్థితి కనబడటం లేదు. హోర్ముజ్ జలసంధిని తెరిచేందుకు ప్రయత్నిస్తే ఉద్రిక్తతలు మరింత పెరుగుతాయి. మరింత కాలం యుద్ధాన్ని కొనసాగించక తప్పని పరిస్థితి నెలకొంటుంది. దానికితోడు హోర్ముజ్‌ను తె రిచేందుకు బలగాలతో సాయంగా రావాలని ట్రంప్ ఎన్నిసార్లు కోరినా నాటో దేశాల నుంచి సానుకూల స్పందన రావడం లేదు. దీనిపై ట్రంప్ తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. హోర్ముజ్ జలసంధి మూసి ఉండటం వల్ల అమెరికాకు నేరుగా జరిగే నష్టమేమీ లేదని భావిస్తున్నారు.

# అన్నదాత ఆగమాగం

**గాలివానతో వాలిన వరి,**

**మొక్కజొన్న.. నేలరాలిన మామిడి**

**తడిసిన పసుపు, పొద్దుతిరుగుడు పంటలు**

**కన్నీటిపర్యంతమవుతున్న రైతులు**

**పలుచోట్ల తీగలపై విరిగిపడ్డ చెట్ల కొమ్మలు**

**విద్యుత్తు సరఫరాకు తీవ్ర అంతరాయం**

**జగిత్యాల, మంచిర్యాల, నిజామాబాద్, పెద్దపల్లి జిల్లాల్లో వేల ఎకరాల్లో పంట నష్టం**

**నష్టంపై జిల్లాలవారీ ప్రాథమిక అంచనాలు**



**హైద్రాబాద్, మార్చి 31 :మీడియా టుడే**
అకాలవర్షం యాసంగి పంటలను దెబ్బతీసి రైతులను ఆగమాగం చేసింది. సోమవారం అర్ధరాత్రి నుంచి మంగళవారం తెల్లవారుజాము వరకు ఉమ్మడి కరీంనగర్, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం పడింది. గింజ గట్టిపడే దశలో నవనవలాడుతున్న వరిపంట వాలిపోయింది. కంకుల దశకొచ్చి నిటారుగా ఉన్న మొక్కజొన్న పంట కూడా గాలివాన ఉధృతికి నేలపై తివాచీ పరిచినట్లుగా ఒడిగిపోయింది. టెంకదశలో ఉన్న మామిడి రాలిపోవడంతో భారీ మొత్తంతో తోటలను కొనుకున్న రైతులైతే లబోదిబోమంటున్నారు. విద్యుత్తు స్తంభాలు కూలిపోయాయి. చెట్లు, కొమ్మలు విరిగి తీగలపై పడ్డాయి. ఫలితంగా అనేకచోట్ల విద్యుత్తు సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి తదితర మార్కెట్ యార్డుల్లో అమ్మకానికి తెచ్చిన మక్కలు, పసుపు పంటలు తడిసిపోయాయి. మిరప పంటకూ భారీగానే నష్టం జరిగింది. జగిత్యాల జిల్లా వ్యాప్తంగా 6,155 ఎకరాల్లో మామిడి పంట దెబ్బతింది. 1,200 ఎకరాల్లో వరి, 1,400 ఎకరాల్లో మొక్కజొన్న, 550 ఎకరాల్లో నువ్వుల పంటలు దెబ్బతిన్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు గుర్తించారు. జిల్లాలో 40చోట్ల చెట్ల కొమ్మలు విరిగిపడటంతో విద్యుత్తు లైన్లు దెబ్బతిన్నాయి. కథలాపూర్ మండలం తక్కలపల్లిలో 11 కేవీ విద్యుత్తు స్తంభాలు నేల కూలాయి. వెల్గటూరు మండలం బీరుసాని గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వంట గదిపై చెట్టు విరిగిపడింది. భీమారం, మేడిపల్లి, ఇబ్రహీంపట్నం తదితర మండలాల్లో చెట్టు కొమ్మలు రోడ్డుపై విరిగిపడ్డాయి. సిరిసిల్ల జిల్లాలో మొక్కజొన్న, మామిడి పంటలతో పాటు కల్లాల వద్ద ఆరబోసిన పొద్దుతిరుగుడు గింజలు తడిసిపోయాయి. గంభీరావుపేట మండలం దమ్మన్నపేట, కుర్తిలింగంపల్లి గ్రామాల్లో మామిడి పంటకు నష్టం వాటిల్లింది. జిల్లాలోని పలు మండలాల్లో వరి గింజలు నేలరాలాయి. కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలంలోని పారువెళ్ల, మాదాపూర్‌లో మొక్కజొన్న పంట నేలవాలింది. మామిడికాయలు రాలిపోయాయి. పెద్దపల్లి జిల్లాలో 2,231 ఎకరాల్లో వరి, మొక్కజొన్న పంటలకు నష్టం వాటిల్లినట్లు వ్యవసాయ శాఖ అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. అంతర్గాం, ధర్మారం, ఓదెల, పాలకుర్తి, పెద్దపల్లి, కాల్వశ్రీరాంపూర్, సుల్తానాబాద్ మండలాల్లోని 55 గ్రామాల్లో 410 ఎకరాల్లో వరి పంట, 1,757 ఎకరాల్లో మొక్కజొన్న పంట దెబ్బతిన్నట్లు అంచనా వేశారు. మంచిర్యాల జిల్లాలో 2,143 ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లింది. 1,792 ఎకరాల్లో మొక్కజొన్న, 351 ఎకరాల్లో వరి పంటకు నష్టం కలిగింది. గాలులతో కొన్నిచోట్ల విద్యుత్తు స్థంభాలు కూలాయి. జైపూర్, నెన్నెల, భీమారం, చెన్నూర్‌లో మామిడి కాయలు నేలరాలడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

# చట్టబద్ధం.. కట్టుదిట్టం!

## ఏపీ రాజధానిపై చట్టబద్ధమైన స్పష్టత.. నేడే లోక్‌సభలో 'అమరావతి' బిల్లు

**రేపు రాజ్యసభలో ఆమోద ముద్ర!**

**రాష్ట్రపతి ఆమోదంతో 'నోటిఫికేషన్'!**

**అసెంబ్లీ తీర్మానం మేరకు కదిలిన కేంద్రం**

**2024 జూన్ 2 నుంచే రాజధానిగా 'అమరావతి'**

**రాజధాని పరిధిపైనా బిల్లులో స్పష్టత**

**సీఆర్డీయే నోటిఫై చేసిన ప్రాంతమంతా రాజధానే**



**న్యూఢిల్లీ, మార్చి 31 :మీడియా టుడే**
ఆంధ్రప్రదేశ్ రాజధాని 'అమరావతి'తో ఆటలు కుదరవిక! 'అమరావతే ఆంధ్రప్రదేశ్ రాజధాని' అనే చట్టబద్ధమైన స్పష్టత ఇచ్చేందుకు రంగం సిద్ధమైంది. 'రాష్ట్ర విభజన తర్వాత పదేళ్లు హైదరాబాద్ ఉమ్మడి రాజధాని. ఆ తర్వాత తెలంగాణకు హైదరాబాద్ రాజధానిగా కొనసాగుతుంది. మరి... ఆంధ్రప్రదేశ్ మాటేమిటి?' అనే ప్రశ్నకు... 'అమరావతి' అనే సమాధానం పార్లమెంటు వేదికగా వినిపించనుంది. 2024 జూన్ 2వ తేదీ నుంచే ఏపీ రాజధానిగా అమరావతిని గుర్తించేలా... ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ (సవరణ) బిల్లు – 2026ను బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంగళవారం రూపొందించిన లోక్‌సభ బిజినెస్ జాబితాలో ఈ బిల్లును చేర్చింది. బుధవారం లోక్‌సభలో ప్రశ్నోత్తరాల అనంతరం కేంద్ర హోం మంత్రి అమిత్ షా లేదా హోంశాఖ సహాయ మంత్రి నిత్యానందరాయ్ ఈ బిల్లును ప్రవేశపెడతారు. బుధవారమే లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందే అవకాశముంది. ఆ తర్వాత... గురువారం రాజ్యసభలోనూ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదం పొందుతారు. ఆపై... రాష్ట్రపతి ఆమోద ముద్రతో ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధమైన రక్షణ కల్పిస్తూ నోటిఫికేషన్ వెలువడనుంది. వైసీపీ అధికారంలోకి రాగానే అమరావతిని అటకెక్కించి, మూడు ముక్కలాటకు తెరలేపిన సంగతి తెలిసిందే. దీంతో... కూటమి ప్రభుత్వం అమరావతికి పార్లమెంటు ద్వారా చట్టబద్ధమైన రక్షణ, స్పష్టత కల్పించాలని భావించింది. దీనిపై అనేక ఉత్తర ప్రత్యుత్తరాలు నడిచాయి. అసెంబ్లీ తీర్మానం ఆధారంగా పార్లమెంటులో చట్టం చేస్తే... అది మరింత బలంగా ఉంటుందని కేంద్రం సూచించడంతో శనివారం (మార్చి 28న) అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశమైంది. అమరావతిపై తీర్మానాన్ని ఆమోదించింది. అప్పటికప్పుడు కేంద్రానికి పంపింది. ఆ మేరకు... బుధవారం ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ (సవరణ) బిల్లు ప్రవేశపెట్టనున్నట్లు కేంద్రం వెల్లడించింది.

**బిల్లులో ఏముందంటే..**
2014లో ఆమోదించిన విభజన చట్టంలోని సెక్షన్ 5, సబ్‌సెక్షన్ 2లో... 'ఆంధ్రప్రదేశ్‌కు నూతన రాజధాని ఉంటుంది' అని పేర్కొన్నారు. ఇప్పుడు ఇక్కడ 'అమరావతి'ని చేర్చి... 'ఆంధ్రప్రదేశ్‌కు అమరావతి నూతన రాజధానిగా ఉంటుంది' అని మార్చుతారు. అంటే... 'రాష్ట్ర విభజన అనంతరం పదేళ్లు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉంటుంది. ఆ తర్వాత, ఆంధ్రప్రదేశ్‌కు అమరావతే రాజధాని' అనే స్పష్టత ఇవ్వను న్నారు. సవరణ బిల్లులో లక్ష్యాలు, కారణాలను (స్టేట్‌మెంట్ ఆఫ్ అబ్జెక్ట్స్ అండ్ రీజన్స్) స్పష్టంగా వివరించారు. "పునర్ వ్యవస్థీకరణ చట్టం–2014 ప్రకారం పదేళ్ల పాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉంది. ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్‌కు కొత్త రాజధాని ఉంటుందని నాటి చట్టంలో పేర్కొన్నారు. ఈ చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత ఏపీ ప్రభుత్వం తగిన పరిశీలన, సంప్రదింపుల అనంతరం అమరావతిని రాష్ట్ర రాజధానిగా గుర్తించి నోటిఫై చేసింది. ఆంధ్రప్రదేశ్ కొత్త రాజధానిగా అమరావతి పేరును చేర్చుతూ సదరు చట్టంలోని సెక్షన్ 5ను సవరించాలని కేంద్రాన్ని కోరుతూ ఏపీ శాసనసభ ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

## ఆటో ఎల్‌పీజీ సరఫరాను
# పెంచండి

**కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రికి ఉత్తమ్ లేఖ**




**హైదరాబాద్, మార్చి 31 మీడియా టుడే**
వాహనాలకు ఎల్‌పీజీ గ్యాస్ సరఫరాలో ఏర్పడిన సంక్షోభాన్ని నివారించేందుకుగాను సరఫరాలను పెంచాలని కేంద్ర పెట్రోలియం, సహజవాయువు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లేఖ రాశారు. గ్యాస్ కొరత కారణంగా రాష్ట్రంలో ఆటో రంగంపై తీవ్ర ప్రభావం పడిందని తెలిపారు. 'రాష్ట్రంలో సుమారు లక్ష ఎల్‌పీజీ ఆటో రిక్షాలు తిరుగుతున్నాయి. ఆటో ఎల్‌పీజీ గ్యాస్‌ను ప్రభుత్వ, ప్రైవేటు ఆపరేటర్లు వేర్వేరుగా అందిస్తున్నాయి. ఐవోసీఎల్, హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్ వంటి పీఎ?సయూలు సమష్టిగా 33 అవుట్‌లెట్లను నిర్వహి స్తూ 20 శాతం వాటా కలిగి ఉండగా.. ప్రైవేటు ఆపరేటర్లు రాష్ట్రంలో 110 అవుట్‌లెట్లతో 80శాతం మార్కెట్ వాటా కలిగి ఉన్నాయి' అని లేఖలో ఉత్తమ్ వివరించారు. ప్రస్తుతం నెలకొన్న సరఫరా పరిమితుల కారణంగా రోజుకు సుమారు 55 మెట్రిక్ టన్నుల ఆటో ఎల్‌పీజీ కొరత ఏర్పడిందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ రంగ సంస్థల నుంచి సరఫరాకు అంతరాయం ఏర్పడటంతో వాటి అవుట్‌లెట్లన్నింటిలో కార్యకలాపాలకు ఇబ్బందులు తలెత్తాయని, వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వ రంగ సంస్థల అవుట్‌లెట్లలో ఆటో ఎల్‌పీజీ లభ్యతను పెంచాలని కోరారు. ప్రభుత్వరంగ అవుట్‌లెట్లలో ఆటో ఎల్‌పీజీ ప్రస్తుత ధర లీటరుకు రూ.75 ఉండగా ప్రైవేటు కంపెనీలు లీటరుకు రూ.93 విక్రయిస్తున్నాయని, కొరతను ఆసరాగా చేసుకుని ఎక్కువ ధరకు విక్రయించే అవకాశం ఉందని కేంద్ర మంత్రికి వివరించారు. ప్రజా రవాణా, ఆటో డ్రైవర్ల జీవనోపాధిని దృష్టిలో ఉంచుకుని తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## బీజేపీలో చేరిన టెన్నిస్ దిగ్గజం లియాండర్ పేస్

**న్యూఢిల్లీ, మార్చి 31 : మీడియా టుడే**
పశ్చిమ బెంగాల్ ఎన్నికల వేళ భారత టెన్నిస్ దిగ్గజం లియాండర్ పేస్(52) బీజేపీలో మంగళవారం చేరారు. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు సమక్షంలో పేస్ కాషాయ కండువా వేసుకున్నారు. ప్రధాని మోదీ నాయకత్వం, క్రీడల పట్ల ఆయనకు ఉన్న మక్కువ కారణంగానే తాను బీజేపీలో చేరానని పేస్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. బీజేపీలో చేరడమనేది దేశానికి ముఖ్యంగా యువతకు సేవ చేసేందుకు తనకు దక్కిన పెద్ద అవకాశమని పేర్కొన్నారు. బీజేపీలో చేరడాన్ని ఓ బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. రాబోయే 20–25 ఏళ్లల్లో ప్రభుత్వం స్పోర్ట్స్ సైన్స్, మెడిసన్, ఫిజియోథెరపీ, క్రీడా మౌలిక సదుపాయాలపై దృష్టిసారించాలని పేస్ సూచన చేశారు.

## 6న బాసరకు సీఎం రేవంత్




**బాసర, మార్చి 31 మీడియా టుడే**
ఈనెల 6వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి నిర్మల్ జిల్లాలోని బాసర జ్ఞాన సరస్వతీ క్షేత్రానికి రానున్నారు. ఆలయ పునిర్నిర్మాణ పనులను ఆయన భూమి పూజ చేయనున్నారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో మంగళవారం రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు బాసరకు వచ్చారు. కలెక్టర్ అభిలాష అభినవ్‌తో కలిసి సీఎం పర్యటన ఏర్పాట్లపై సమీక్షించారు.

# దిశా నిర్దేశం లేని అసెంబ్లీ సమావేశాలు

**దిగ జారిన సభా నాయకుడి ప్రతిష్ఠ**


**పొంగులేటి అవినీతిపై ప్రజల దృష్టి మళ్లించేందుకు డైవర్షన్ పాలిటిక్స్**

**బీఆర్‌ఎస్‌ఎల్పీ డిప్యూటీ లీడర్ హరీశ్**



**హైదరాబాద్, మార్చి 31 మీడియా టుడే**
అసెంబ్లీ సమావేశాలు దిశా నిర్దేశం లేకుండానే ముగిశాయని బీఆర్‌ఎస్‌ఎల్పీ డిప్యూటీ నేత టీ హరీశ్‌రావు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఆరు గ్యారంటీలపై స్పష్టత వస్తుందని ఆశలు పెట్టుకున్న ప్రజలకు సర్కారు నిరాశే మిగిల్చిందని మంగళవారం అసెంబ్లీ మీడియా హాలులో జరిగిన మీడియా సమావేశంలో చెప్పారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై ప్రతిపక్షాలు అడిగిన ప్రశ్నలకు జవాబివ్వకుండా తొండలు, కండల భాష మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి.. సభా నాయకుడికి ఉన్న ప్రతిష్ఠను దిగజార్చారన్నారు. కాంగ్రెస్ పాలకులు ఆత్మరక్షణలో పడ్డప్పుడల్లా విపక్షాలపై ఎదురు దాడి చేయడం తప్ప సభా మర్యాదను పాటించలేదని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యలపై చర్చకు సర్కారు ముందుకు రాలేదని, అసెంబ్లీ సమావేశాల్లో సగం రోజులు కూడా ప్రశ్నోత్తరాలు జరగలేదని చెప్పారు. ఇక ఢిల్లీ నుంచి సీఎం వస్తున్నారని.. ఏకంగా 4 గంటల టీ బ్రేక్ ఇచ్చారని, ఆర్థిక మంత్రి ప్రిపేర్ కావడానికి 3 గంటలు వేచి చూసేలా చేశారన్నారు. ఇంట్లో ప్రిపేర్ అయి రావాలే గానీ.. సభకు వచ్చాక ప్రిపేరవుతారా? అని ఆయన ప్రశ్నించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అవినీతిని సాక్ష్యాధారాలతో తాము సభలో బయటపెడితే ప్రజల దృష్టి మళ్లించడానికి డైవర్షన్ పాలిటిక్స్ చేశారని ఆరోపించారు. ఆర్థిక మంత్రిగా భట్టి విక్రమార్కను తాను వ్యక్తిగతంగా విమర్శించలేదన్న హరీశ్.. ఆయన బడ్జెట్‌నుమాత్రమే విమర్శించానని చెప్పారు. తెలంగాణ ప్రజలు, వారి సమస్యలు పట్టని కాంగ్రెస్ ప్రభుత్వం కేరళ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం కోసం మార్చి30న అసెంబ్లీని అర్ధంతరంగా ముగించారన్నారు. 2 రోజులు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేసి.. ప్రభుత్వం తాననుకున్న బిల్లులను ఆమోదించుకుందని హరీశ్ చెప్పారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలతోపాటు రెండేళ్లుగా సీఎం రేవంత్ రెడ్డి భాషపై కూడా ఎథిక్స్ కమిటీకి సిఫారసు చేయాలన్నారు. కాగా, కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.లక్ష కోట్లు కొట్టుకు పోయాయని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరమని హరీశ్ స్పష్టం చేశారు. ఆయన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటిద్దాం అని కేంద్ర మంత్రులు సీఆర్ పాటిల్, కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లతోపాటు కాళేశ్వరంపై విమర్శలు చేస్తున్న కాంగ్రెస్ నేతలకు యాదాద్రి–భువనగిరి, చొప్పదండి, జగిత్యాల, సిద్దిపేట ప్రాంతాలకెళితే కాళేశ్వరంతో పండిన పచ్చని పంట పొలాలు కనిపిస్తాయన్నారు.

## బీజాపూర్‌లో 25 మంది మావోయిస్టుల లొంగుబాటు




**చర్ల, మార్చి 31 మీడియా టుడే**
ఛత్తీస్‌గఢ్‌లో బీజాపూర్ జిల్లాలో మంగళవారం 25 మంది మావోయిస్టులు బస్తర్ ఐజీ సుందర్ రాజ్ ఎదుట లొంగిపోయారు. వీరంతా దండకాకరణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు. లొంగిపోయిన వారిలో12మంది మహిళలుండగా, వీరందరిపై కలిపి మొత్తం రూ.1.47 కోట్ల రివార్డు ఉంది. వీరి నుంచి 93 తుపాకులు, రూ.2.90కోట్ల నగదు, 7.20కిలోల బంగారాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా బస్తర్ ఐజీ సుందర్ రాజ్ మాట్లాడుతూ.. వీరి లొంగుబాటుతో దండకారణ్య కమిటీ కూడా పూర్తిగా తుడిచిపెట్టుకు పోయినట్టేనన్నారు. కేంద్రం విధించిన మార్చి 31 నాటికి దేశం మావోయిస్టులు లేని ప్రాంతంగా మారిందన్నారు.

# కాషాయం జెండా ఎగురేసిన బీజేపీ ట్రైనింగ్‌తో కొత్త జోష్

## చిన్నంబావి మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య



**చిన్నంబావి మీడియా టుడే న్యూస్ మార్చి 31**
చిన్నంబావి మండలంలో బీజేపీ శక్తివంతం దిశగా కీలక అడుగు పడింది. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన "పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్" కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది .చిన్నంబావి మండల కేంద్రంలోని బీజేపీ పార్టీ.కార్యాలయంలో మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య జెండా ఆవిష్కరించి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ప్రారంభోత్సవం నుంచే కార్యకర్తల్లో ఉత్సాహం వెల్లివిరిసింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగర్‌కర్నూల్ జిల్లా మాజీ అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్ రావు, జిల్లా అధ్యక్షుడు నరేందర్ రావు, భరత్ ప్రసాద్, వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతూర్ శివుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి జగ్గారి శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యుడు జలాల్ శివుడు హాజరై కార్యక్రమానికి మరింత ప్రాధాన్యం తీసుకొచ్చారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... పార్టీ బలోపేతానికి ఈ ప్రశిక్షణ మహా అభియాన్ కీలకమని స్పష్టం చేశారు. గ్రామ స్థాయి నుంచి కార్యకర్తలు సిద్ధాంతపరంగా, కార్యాచరణపరంగా బలపడేందుకు ఇది మంచి వేదిక అవుతుందని తెలిపారు. ప్రతి కార్యకర్త ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు సంపత్, సత్యరెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు సుగుణమ్మ, గణేష్ రెడ్డి, ఓబీసీ మోర్చా నాయకుడు మేకల చెన్నయ్య యాదవ్, గూడెం శివ, మోడల్ శివ, డి. వెంకటన్న, శివశంకర్, కిరణ్, విజయ్, స్వాములు, ఆంజనేయులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.మొత్తానికి, చిన్నంబావి మండలంలో ఈ ప్రశిక్షణ మహా అభియాన్ కార్యక్రమం బీజేపీకి బలమైన శక్తిని అందించే దిశగా ముందడుగు వేస్తుంది అన్నారు.

# గ్యాస్ ఏజెన్సీల నిలువు దోపిడీ

**గ్రామాలకు రాని గ్యాస్ వాహనాలు -వినియోగదారులపై భారం**

**ఒక్కో సిలిండర్‌పై రూ.100 అదనపు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు**

**సబ్సిడీ జమలో ఆలస్యం - సమాధానం లేని ఏజెన్సీలు**

**అనంతగిరి మీడియా టుడే మార్చి 31**
అనంతగిరి మండలంలో గ్యాస్ ఏజెన్సీల నిర్లక్ష్యం, అదనపు వసూళ్లు వినియోగదారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ముఖ్యంగా శ్రీ శ్రీ గ్యాస్ ఏజెన్సీ పరిధిలోని గ్రామాల ప్రజలు ఈ సమస్యతో ఎక్కువగా బాధపడుతున్నారు.బుక్ చేసుకున్న వినియోగదారుల ఇళ్లకు సిలిండర్లు సరఫరా చేయాల్సి ఉండగా, గ్యాస్ వాహనం గ్రామానికి రాకుండా ఒక నిర్దిష్ట స్థలానికే వస్తోందని ఆరోపణలు ఉన్నాయి. దీంతో వినియోగదారులు అక్కడికే వెళ్లి సిలిండర్లు మోసుకెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఈ విషయంపై ప్రశ్నిస్తే "మీ గ్రామానికి గ్యాస్ బండి రాదు" అని ఏజెన్సీ సిబ్బంది చెబుతున్నారని ప్రజలు వాపోతున్నారు. అదేవిధంగా ఒక్కో సిలిండర్‌పై రూ.100 వరకు అదనంగా వసూలు చేస్తున్నారనిఆరోపిస్తున్నారు.ఇక సబ్సిడీ సక్రమంగా జమ కావడం లేదని, ఏజెన్సీ వద్ద సరైన సమాధానం లభించడం లేదని పలు గ్రామాల వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ కొరత ఎక్కువగా ఉండటంతోవినియోగదారులు కూడా అధిక డబ్బులు చెల్లించి గ్యాస్ను తీసుకోవలసిన పరిస్థితి ఏర్పడిందని, అధికారులు స్పందించి చర్యలు




తీసుకోవాలని కోరుతున్నారు.

**అదనంగా వసూలు చేస్తున్నారు!**

**కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ కోటేశ్వరరావు**

ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ కోటేశ్వరరావు స్పందిస్తూ, శ్రీ శ్రీ గ్యాస్ ఏజెన్సీ అదనంగా రూ.100 వరకు వసూలు చేస్తున్న విషయం నిజమేనని తెలిపారు. ఈ చర్యల వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ను ఆహ్వానించిన

# ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ నాయకులు



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**
ఖమ్మం : ఏప్రిల్ నెల 5వ తారీఖున ఆదివారం రోజు ఉదయం 10:30 కు ఖమ్మం బైపాస్ రోడ్డు రామకృష్ణఫంక్షన్ హాల్ లో ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ, గొర్రెల పెంపకం దారుల సంఘం నిర్వహిస్తున్న ఖమ్మం జిల్లా యాదవ కురుమ ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే నవీన్ యాదవ్ సన్మాన సభకు అఖిలభారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ మంగళవారం నాడు ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ను కలిసి ఆహ్వానించారు. ఇలాంటి కార్యక్రమం చేపట్టిన అఖిల భారత యాదవ మహాసభ నాయకులను అభినందిస్తూ, యాదవ కురుమల కోసం చేసే ఎలాంటి మంచి కార్యక్రమానికైనా, ఎప్పుడు పిలిచినా వస్తానని ఎమ్మెల్యే నవీన్ యా దవ్ తెలిపినట్లుగా మేకల మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తురక గూడెం సర్పంచ్ బుర్ర కృష్ణ, బాలిన శ్రీశైలం చిలకల వెంకటేశ్వర్లు, రాజు యాదవ్,ఊరు బెండి వెంకటేష్ యాదవ్, కన్నెబోయిన సురేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే తమ ప్రధాన లక్ష్యం

## పోలీస్ కమిషనర్ సునీల్ దత్






**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**
ఖమ్మం : ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాలను, మరణాలను తగ్గించడమే తమ ప్రధాన లక్ష్యమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాలు, ప్రాణ నష్టాలను తగ్గించాలనే సంకల్పంతో పోలీసు శాఖ ఆధ్వర్యంలో మూడోవ విడత 'అరైవ్.. అలైవ్' ప్రచార కార్యక్రమాన్ని చేపడుతోందన్నారు. అందులో భాగంగా నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని సర్పంచులు, ఆటో యూనియన్, మార్కెట్ యూనియన్లు, విద్యార్థులు, స్థానిక ప్రజలతో శ్రీకర ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ..దేశ వ్యాప్తంగా రోజురోజుకి పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు, మరణాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిన ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రత ప్రాముఖ్యతను ప్రతి పౌరుడి మనసులో బలంగా నాటేందుకే అరైవ్ అలైవ్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోడ్డుపై వెళ్లేటప్పుడు మీ కోసం ఇంట్లో ఎదురుచూసే భార్యాపిల్లలను గుర్తుకు తెచ్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమం ద్వారా ప్రజలకు సురక్షిత డ్రైవింగ్ సంస్కృతిని అలవాటు చేసి, రోడ్డు భద్రతా వ్యవస్థలను పటిష్ఠం చేయడమే లక్ష్యంగా పెట్టుకు న్నట్లు తెలిపారు. విద్యార్థులు, ప్రముఖులు, మీడియా, ప్రజాప్రతినిధులు, అన్ని ప్రభుత్వ శాఖల భాగస్వామ్యంతో రోడ్డు భద్రతలో తెలంగాణను దేశానికే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నది తమ ధ్యేయమని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం, కార్లలో సీటు బెల్టులు పెట్టుకోకపోవడం, వాహనం నడుపుతూ సెల్‌ఫోన్ వాడడం, మద్యం సేవించి నడపడం, సిగ్నల్ జంప్, స్టాప్ లైన్ దాటడం, హైవేలపై ఆటోల ఓవర్ లోడింగ్, ఎడమవైపు నుంచి ఓవర్ టేకింగ్ వంటి ప్రమాదకర అలవాట్లపై ఈ ప్రచారంలో ప్రత్యేక దృష్టి పెట్టామని ఆయన తెలిపారు. ట్రాఫిక్ ఉల్లంఘనలపై జరిమానా విధించడం తిరిగి తప్పిదాలు జరగకుండా జాగ్రత్త తీసుకుంటారని ఉద్దేశ్యమేనని అన్నారు. అరైవ్ ఆలైవ్ కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి ప్రతి వ్యక్తికి చేరవేసి ప్రమాద రహిత జిల్లాగా నిర్మించేందుకు సమావేశానికి వచ్చిన అందరూ కట్టుబడి ఉండాలని స్పష్టంగా స్పష్టం చేశారు.ప్రమాదాన్ని చూసిన వెంటనే సహాయం చేసే వారికి ప్రభుత్వం రహవీర్ గా గుర్తించి నగదుతో ప్రోత్సాహిస్తుందని, పోలీసులు గౌరవం అందిస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు.రోడ్డు ప్రమాదాల జరగకుండా వేగం నియంత్రణ సూచిక బోర్డులను పోలీస్ కమిషనర్ స్వయంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏసిపి తిరుపతిరెడ్డి ఎస్ఐ సంతోష్ పాల్గొన్నారు.

# స్నేహబంధం: దివంగత స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక భరోసా

## 1998-99 పదవ తరగతి మిత్ర బృందం



**( మీడియా టుడే గరిడేపల్లి మార్చి 31 )**
గరిడేపల్లిలో తోటి స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచిన తోటి స్నేహితులు. గరిడేపల్లి మండల కేంద్రానికి చెందిన తోటి స్నేహితుడు పిట్ట శ్రీను ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందగా ఆపదలో ఉన్న వారి కుటుంబానికి నాటి స్నేహితులు అండగా నిలిచారు. తనతో 1998 – 99 గరిడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి బ్యాచ్కు చెందిన పిట్ట శ్రీను ఇటీవల కాలంలో మృతి చెందాడు. స్నేహితుడి కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉండగా, దీంతో నాటి పదవ తరగతి బ్యాచ్ స్నేహితులంతా కలిసి జమ చేసిన రూ. 24 వేల రూపాయలను మృతి చెందిన స్నేహితుడు భార్యకు మంగళవారం అందజేశారు. మృతి చెందిన స్నేహితుడు కుటుంబానికి అండగా నిలిచిన తోటి స్నేహితుల ఔదార్యాన్ని పలువురు అభినందించారు. ఆర్థిక సహాయం అందజేసిన వారిలో మండల టిడిపి అధ్యక్షుడు కీసరి నాగయ్య ముదిరాజ్, మాచర్ల వెంకటేశ్వర్లు, కానుగు సోమయ్య గౌడ్, కవిత, సుజాత, పెండెం పెద్ద రాంబాబు గౌడ్, తదితరులు ఉన్నారు

# వరల్డ్ టీచర్స్ క్విజ్ 2026 గెలిచిన కోదాడ ఉపాధ్యాయుడు ధనుష్ రెడ్డి





**కోదాడ, మార్చి 31 (మీడియా టుడే)–:**
బెంగళూరు కేంద్రంగా నడుస్తున్న గ్రే కాప్స్ సంస్థ మరియు టీచర్స్ ట్రైబ్ సంస్థలు ప్రపంచ వ్యాప్తంగా ఉపాధ్యాయులకు " 6వ వరల్డ్ టీచర్స్ క్విజ్ 2026 "పోటీలు నిర్వహించింది. ఈ పోటీలు మార్చి నెల 1 తేదిని నుండి 28 వరకు ఆన్లైన్ వేదికగా వివిధ దశలలో నిర్వహించారు. ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించిన ఈ వరల్డ్ టీచర్స్ క్విజ్ 2026 పోటీలో 11000 మంది పైగా ఉపాధ్యాయులు పాల్గొన్నారు. నాలుగు విడతల్లో పోటీలు నిర్వహించారు. అత్యుత్తమ ప్రతిభ చూపిన నలుగురు ఉపాధ్యాయులను ఫైనల్ పోటీలకు ఎంపికయ్యారు. వీరిలో ఉస్తాల ధనుష్ రెడ్డి, తేజ విద్యాలయ , కోదాడ (తెలంగాణ ), సమ్రాట్ మొయిత్రా , ఉల్దంగా తులసీ రాం హైస్కూలు, సాధన్ పూర్ (పశ్చిమ బెంగాల్) , దీప్తి వివేకానంద , సెయింట్ కబీర్ పబ్లిక్ స్కూల్ (చండీగఢ్), టిజి సుసాన్ అలెక్స్ , ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ( కువైట్) ఫైనల్ పోటీలను ఐదు రౌండ్లు గా క్విజ్ మాస్టర్ రేష్మి పుటాడో నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం , సూర్యాపేట జిల్లాకు చెందిన కోదాడ తేజ విద్యాలయ సోషల్ ఉపాధ్యాయుడు ఉస్తాల ధనుష్ రెడ్డి (500 ) మార్కులు సాధించి ప్రథమస్థానంలో నిలిచి ఇరవై వేల రూపాయల (20,000/- ) బహుమతిని గెలుచుకోవడం జరిగింది. పశ్చిమ బెంగాల్ సాధన్పూర్ కు చెందిన సమ్రాట్ మొయిత్రా , కువైట్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కు చెందిన ఉపాధ్యాయురాలు టిజి సుసాన్ అలెక్స్ సంయుక్తంగా 300 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు. చండీగఢ్ కు చెందిన దీప్తి వివేకానంద 200 మార్కులతో నాల్గవ స్థానంలో నిలిచింది. ఉపాధ్యాయులను ప్రోత్సహించడమే ఉద్దేశంగా ఈ క్విజ్ కార్యక్రమం ను యూ ట్యూబ్ లో పెట్టడం జరిగింది తేజ విద్యాలయ కు చెంది ధనుష్ రెడ్డికి చిన్నప్పటి నుంచి క్విజ్ లంటే చాలా ఇష్టమని, జాతీయ స్థాయిలో ఎన్నో క్విజ్ పోటీల్లో పాల్గొని విజేతగా నిలిచాడని విద్యారంగం మీద మక్కువతో ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకోవడం గర్వంగా ఉందని తేజ విద్యాలయ ప్రిన్సిపల్ మరియు ధనుష్ రెడ్డి తల్లి రమాసోమిరెడ్డి చెప్పడం జరిగింది.తండ్రి సోమిరెడ్డి ఎక్సైజ్ శాఖలో నిజామాబాద్ డిప్యూటీ కమీషనర్ గా పనిచేస్తున్నారు.

# జీవో 60ను రద్దు చేయాలి

**రేడియం స్టిక్కర్ల దోపిడీని అరికట్టండి**

**మంత్రి పొన్నం ప్రభాకర్‌కు రామినేని శ్రీనివాసరావు వినతి**



**కోదాడ, మార్చి 31 (మీడియా టుడే)–:**
రవాణా రంగం ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు మంగళవారం సచివాలయంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. వివాదాస్పద జీవో నెంబర్ 60ను తక్షణమే రద్దు చేయాలని ఆయన మంత్రిని కోరారు. ముఖ్యంగా రేడియం స్టిక్కర్ల పేరిట లారీ యజమానులను నిలువుదోపిడీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం వెయ్యి రూపాయలు విలువ చేసే రేడియం స్టిక్కర్లకు ప్రభుత్వం ఏజెన్సీల పేరిట ఆరు వేల వరకు వసూలు చేయడం అన్యాయమని, ఈ విధానాన్ని మార్చాలని విజ్ఞప్తి చేశారు.రేడియం స్టిక్కర్లను యజమానులే స్వయంగా వేసుకునేలా అనుమతించాలని కోరారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో రోడ్లపైకి వచ్చి ప్రత్యక్ష ఆందోళనలు, ధర్నాలు నిర్వహిస్తామని తెలిపారు..

# ఇళ్ల స్థలాలు ఇచ్చేవరకు పోరాటం కొనసాగిస్తాం

**సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా**

**కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా పెద్ద ఎత్తున పాల్గొన్న వెలుగుమట్ల నిర్వాసితులు**

**సీపీఐ(ఎం) బృందంతో అదనపు కలెక్టర్ చర్చలు- అర్హులందరికీ స్థలాలిస్తామని హామీ**





**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం: వెలుగుమట్ల ప్రాంతంలో ఇండ్లు కోల్పోయిన పేదలందరికీ ఇళ్ల స్థలాలు, ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఖమ్మం కలెక్టరేట్ ఎదుట భారీ ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో మహిళలు,వృద్ధులు, చిన్నపిల్లలు సహా వందలాది కుటుంబాలు పాల్గొన్నారు. ధర్నా చౌక్‌లో జరిగిన సభలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ,వెలుగుమట్ల భూదాన్ భూముల నుండి పేదలను వారి నివాస ప్రాంతాల నుండి తొలగించి, ఇప్పటికీ సరైన పునరావాసం కల్పించకపోవడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. నెలల తరబడి నిర్వాసితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇళ్ల స్థలాలు ఇచ్చేవరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ధర్నాలో పాల్గొన్న నిర్వాసితులు తమ సమస్యలను వెల్లడిస్తూ,తాత్కాలిక షెడ్లలో,అద్దె ఇళ్లలో జీవనం సాగిస్తున్నామని, పిల్లల చదువులు దెబ్బతింటున్నాయని ,జీవనోపాధి కోల్పోయామని తెలిపారు. వెంటనే ఇళ్ల స్థలాలు, ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం ధర్నా చౌక్ నుండి కలెక్టరేట్ ప్రధాన గేటు వరకు భారీ ప్రదర్శనగా వెళ్లి గేటు వద్ద ఆందోళన నిర్వహించారు. తరువాత సీపీఐ(ఎం) ప్రతినిధి బృందంతో ఖమ్మం అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి గంటపాటు చర్చలు జరిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మొత్తం 729 కుటుంబాలు ఇండ్లు కోల్పోయినట్లు గుర్తించామని తెలిపారు. అందులో 300 మందికి ఇప్పటికే ఇళ్ల స్థలాలు కేటాయించామని, మరికొందరికి వారి స్వగ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు చెప్పారు. అయితే కేటాయింపుల్లో కొన్ని లోపాలు ఉన్నాయని, అనర్హులు కూడా లబ్ధి పొందిన అంశాలు తమ దృష్టికి వచ్చాయని తెలిపారు. వాటిపై పునఃపరిశీలన (రీ-ఎంక్వయిరీ) నిర్వహిస్తున్నామని చెప్పారు. 729 కుటుంబాల జాబితాను సీపీఐ(ఎం) పార్టీకి అందజేస్తామని, అందులో అర్హులు తప్పిపోయి ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఒక నెలలో పూర్తిస్థాయిలో విచారణ పూర్తి చేసి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అదనపు కలెక్టర్ హామీతో కలెక్టరేట్ గేటు వద్ద కొనసాగుతున్న ఆందోళనను నిర్వాసితులు తాత్కాలికంగా విరమించారు. సమస్య పరిష్కారం కాకపోతే మరింత ఉధృతంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని సీపీఐ(ఎం) నేతలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై. విక్రమ్, జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్, షేక్ మీరా సాహెబ్, ఎస్. నవీన్ రెడ్డి, మండల కార్యదర్శులు షేక్ నాగులు మీరా, బోడపట్ల సుదర్శన్, డివిజన్ నాయకులు బేగం, భాగం అజిత, ఏవి రెడ్డి, కూచిపూడి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షానికి చేతికొచ్చిన పంట నీటిపాలైంది

**నోటికాడి కి వచ్చిన పంట ను రాబందుల వర్షం నేటి పాలు చేసింది**



**జగిత్యాల మీడియా టుడే- మార్చి 30**

జగిత్యాలలో సోమవారం రాత్రి ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి చేతి కొచ్చిన పంట నీటి పాలైౖంది.. వర్షం రాబందుల్లా పంటను తీసుకెళ్లింది..25 రోజులు అయితే పంట చేతికి వచ్చేదని ఎకరానికి 40 నుండి 50 వేల రూపాయల వరకు పెట్టుబడి పెట్టామని ఇప్పటివరకు ఏ ప్రభుత్వం కూడా రైతులను ఆదుకోలేదు మాటలు మాత్రమే మాట్లాడుతారు అని అని రైతులు వాపోతున్నారు..రైతులు రాజు చేస్తా అంటారు కానీ రైతును ఒక బిక్షగానిగా మార్చుతున్నారు..ప్రభుత్వం వెంటనే అధికారులతో చర్చించి మొక్కజొన్నకు ఎకరానికి 30 వేల రూపాయల వరకు మామిడికి 50 వేల రూపాయల వరకు నువ్వుల పంట కు 20 వేల రూపాయలునష్ట పరిహారాన్ని చెల్లించాలని రైతులు వాపోతున్నారు..రాలిపోయిన మామిడికి కూడా మద్దతు ధర లభించేలా చూడాలి.వ్యవసాయ అధికారుల చేత పంట నష్టపరిహారాన్ని లెక్కింపజేసి రైతులను ఆదుకోవాలని వారు కోరుతున్నారు...

# బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా బండారు కవిత రెడ్డి

**నడిగూడెం ,మార్చి 31 (మీడియా టుడే):-**



నడిగూడెం మండలం బృందావనపురం గ్రామానికి చెందిన బండారు కవితా రెడ్డి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా నియమితులవడం పట్ల పార్టీ శ్రేణులు,కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేస్తూ, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఆమె సేవలను గుర్తించిన పార్టీ ఉన్నత నాయకత్వం ఈ బాధ్యతలను అప్పగించినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా బండారు కవిత రెడ్డి మాట్లాడుతూ, పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా మరింత కృషి చేస్తానని అన్నారు. కోదాడ నియోజకవర్గం లో మరియు రాష్ట్రంలో పార్టీ బలోపేతం కోసం గ్రామస్థాయి నుండి పనిచేస్తూ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేరవేసేందుకు కట్టుబడి ఉంటాన ని తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి నడిగూడెం మండల అధ్యక్షులు బండారు వీరబాబు యాదవ్ ,పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆమెకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజా సేవలో ముందుండాలని ఆకాంక్షించారు

# తాటి, ఈత ఉత్పత్తులతో నిత్యం స్వయం ఉపాధి



**నడిగూడెం, మార్చి 31(మీడియా టుడే):-**

తాటి, ఈత ఉత్పత్తులతో స్వయం ఉపాధి పొందవచ్చని గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం బృందావనపురం లో సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తాటి మరియు ఈత ఉత్పత్తులపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కేవలం కల్లు, ముంజలే కాకుండా తాటి, ఈత కల్లు నుండి నీర, బెల్లం నిత్యం తయారు చేసుకొని నిత్యం ఆదాయం పొందవచన్నారు. వీటిలో అనేక ఔషద గుణాలున్నాయన్నారు. తాటి, ఈత బెల్లం, నీరా ను నిత్యం ఆహారం లో భాగంగా తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటామన్నారు. తాటి ముంజల నుండి ఇంకా పలు రకాల ఉత్పత్తులు కూడా తయారు చేసుకోవచన్నారు. ఈ కార్యక్రమం లో ఆ గ్రామ సర్పంచ్ కంభంపాటి సరిత, మాజీ సర్పంచ్ ఆనంతుల ఆంజనేయులు, కాసాని ఉపేందర్, సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మొలుగూరి గోపయ్య, పలువురు గీత కార్మికులు పాల్గొన్నారు.

# సింగరేణిలో సవాలుగా వరుస చోరీలు

**అక్రమ రవాణా యత్నం భగ్నం**

**అప్రమత్తతతో వ్యవహరించిన సింగరేణి సెక్యూరిటీ**



**మణుగూరు,మార్చి31(మీడియా టుడే):** సింగరేణి,మణుగూరు ఏరియాలో ఈ మధ్యకాలంలో వరుసగా చోటుచేసుకుంటున్న దొంగతనాలు రక్షణ విభాగ పనితీరుకు సవాలుగా మారుతున్నాయి. సింగరేణి సంస్థకు చెందిన ఆస్తులు, సామగ్రి లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న ఈ ఘటనలు ఆస్తులకు మరింత రక్షణ కల్పించాల్సిన అవసరాన్ని సూచిస్తున్నాయి.తాజాగా జరిగిన ఘటనలో అనుమానాస్పదంగా సంస్థకు చెందిన వస్తువులను తరలించేందుకు ప్రయత్నిస్తున్న మహిళలను గాంధీనగర్ సమీపంలో సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది వెంటనే స్పందించి వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఉన్న వస్తువులను స్వాధీనం చేసుకుని, తదుపరి విచారణ కోసం సంబంధిత అధికారులకు అప్పగించారు .ఇటీవలి కాలంలో ఇలాంటి దొంగతనాల సంఖ్య పెరుగుతుండటంతో, రక్షణ విభాగంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కీలక ప్రాంతాల్లో నిఘా బలహీనంగా ఉందా? లేదా అంతర్గత సమాచారం ఆధారంగా దొంగతనాలు జరుగుతున్నాయా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.స్వాధీనం చేసుకున్న వస్తువుల విలువ సుమారు20వేల రూపాయలు ఉంటుందని అంచనా.

# అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన

**- డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం**

**- రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ సురక్షిత గమ్యాన్ని చేరుకోండి: జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్**






**నల్లగొండ, మార్చి 31 (మీడియా టుడే):**

రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు తెలంగాణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ కార్యక్రమం భాగంగా కొండ మల్లేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా కొండమల్ల పల్లె పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రైవర్లకు ప్రత్యేకంగా ఉచిత నేత్ర పరీక్షలు నిర్వహించి, వాహనం నడిపే సమయంలో కంటి చూపు స్పష్టంగా ఉండటం అత్యంత ముఖ్యమని దృష్టిలో ఉంచుకొని ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసారు. ప్రత్యేక వైద్య శిబిరంలో నిపుణులైన నేత్ర వైద్యులు డ్రైవర్ల కంటి చూపును దూరం, సమీప చూపు, కలర్ విజన్ పరీక్ష, కంటి ఒత్తిడి పరీక్షలు నిర్వహించారు. రాత్రి సమయంలో వాహనం నడిపే డ్రైవర్లకు ప్రత్యేకంగా నైట్ విజన్ సమస్యలపై సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ డ్రైవర్‌కు కంటి చూపు సరిగా లేకపోతే అది ప్రమాదాలకు ప్రధాన కారణం అవుతుందనీ, ప్రతి డ్రైవర్ నిర్దిష్ట కాల వ్యవధిలో ఒకసారి అయినా కంటి పరీక్ష చేయించుకోవాలని అన్నారు. ఇది తన భద్రతతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడే చర్య అని పేర్కొన్నారు. ఈ ఉచిత నేత్ర పరీక్షల శిబిరానికి భారీ సంఖ్యలో ఆటో, లారీ, ట్రాక్టర్, ఇతర వాహనదారులు హాజరై పరీక్షలు చేయించుకున్నారు. రోడ్డు భద్రతలో భాగంగా భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆరోగ్య శిబిరాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాలు నివారణ గురించి మాట్లాడుతూ ముఖ్యంగా రోడ్డు భద్రత నియమాలను పైన అవగాహన లోపం వల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, నిర్లక్ష్య డ్రైవింగ్, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం లేకపోవడం వంటి కారణాల వల్ల జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తేనే ప్రమాదాలను తగ్గించవచ్చని పేర్కొన్నారు. డ్రైవర్లు ప్రయాణానికి ముందు వాహనాల సాంకేతిక పరిస్థితిని తనిఖీ చేయాలని, అలసటతో లేదా నిద్రమత్తులో వాహనం నడపవద్దని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ ధరించాలి అని స్పష్టం చేశారు. మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపడం ప్రమాదకరమని హెచ్చరించారు. అలాగే రోడ్డు ప్రమాదంలో ప్రమాదానికి గురైన వ్యక్తులను ప్రాథమిక చికిత్స నిమిత్తం తీసుకోవాల్సిన జాగ్రత్తలు డాక్టర్లు ద్వారా సీపీఆర్ పైన అవగాహనా కల్పించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతని, రోడ్డు వెంట ఉన్న ప్రతి గ్రామంలో రోడ్డు సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేసి వారి సూచనలు సలహాల మేరకు రోడ్డు ప్రమాదాలు నివారణకు కృషి చేస్తున్నామని, సురక్షిత ప్రయాణం -- సంతోషకర గమ్యం అనే లక్ష్యంతో అందరూ కలిసి పనిచేయాలని ఎస్పీ పిలుపునిచ్చారు. అనంతరం రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ వాహనాలు నడుపుతూ ప్రమాదాల నివారణకు కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ డిఎస్పీ శ్రీనివాసరావు, కొండ మల్లేపల్లి సీఐ నవీన్ కుమార్, ఎస్సై రమేష్, డిటిఆర్బి రిటైర్ సీఐ అంజయ్య, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, వైద్య బృందం, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అందరూ ప్రజా ప్రభుత్వంతో కలిసి పనిచేస్తూ ఇందిరమ్మ రాజ్యం నిర్మాణంలో భాగస్వామ్యులు అవ్వాలి: ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ, మార్చి 31 (మీడియా టుడే)**

మిర్యాలగూడ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన మహాలక్ష్మి పథకం ద్వారా 290 కోట్ల ఉచిత ప్రయాణాల ద్వారా 10వేల కోట్ల ప్రయాణ చార్జీలు ఆదా చేసుకున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రవాణా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన శుభాకాంక్షలు కార్యక్రమంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. మహిళా ప్రయాణికులకు, సహకార సంఘం మహిళలకు సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి మహిళల అభ్యున్నతికి కృషి చేస్తుందని అన్నారు. మహిళలకి ఉచిత బస్సు ప్రయాణం అందించడం ద్వారా నేడు మహిళలకు బడికి, గుడికి, హాస్పిటల్ కి ఎక్కడికి వెళ్లాలన్నా ఆర్థిక ఇబ్బంది లేకుండా ధైర్యంగా ప్రయాణం చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు వడ్డీలేని రుణాలు అందించడమే కాక, వారికి పెట్రోల్ బంక్ లు, ఆర్టీసీ బస్సులు అందజేసి వారికి అండగా నిలబడుతుందని అన్నారు. మహిళలు అందరూ ప్రజా ప్రభుత్వంతో కలిసి పనిచేస్తూ ఇందిరమ్మ రాజ్యం నిర్మాణంలో భాగస్వా మ్యులు అవ్వాలని అన్నారు. మిర్యాలగూడ బస్టాండ్ 50 ఏళ్ల చరిత్ర కలిగిన బస్టాండ్. ప్రస్తుతం పెరుగుతున్న ప్రయాణికులను దృష్టిలో ఉంచుకొని నూతన బస్టాండ్ నిర్మాణం చేయాలా లేక ఉన్న బస్టాండ్ ని ఆధునికరణ చేయించాల అనేది ఇంజనీరింగ్ ల సలహాలు తీసుకొని ఎస్టిమేషన్ వేయించుకోవడం జరిగిందని, అతి త్వరలో ఇది పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, టౌన్ ప్రెసిడెంట్ నూకల వేణుగోపాల్ రెడ్డి, కౌన్సిలర్ జావీద్, ఆర్టీసీ అధికారులు, ఉద్యోగులు, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

# క్షేమంగా గమ్యస్థానాలకు చేరండి

## కార్మికులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించిన మర్కుక్ ఎస్సై దామోదర్



**మార్కుక్ మార్చ్ 31 (మీడియా టుడే)**

ప్రతి ఒక్కరూ క్షేమంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలంటే రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని మార్కుక్ ఎస్సై దామోదర్ కార్మికులకు సూచించారు. 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా మంగళవారం మార్కుక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కావేరి కంపెనీ కార్మికులకు సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై దామోదర్ మాట్లాడుతూ, రోజురోజుకూ పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ట్రాఫిక్ నియమాలు ప్రతి ఒక్కరూ పాటించడం అత్యంత అవసరమన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు సీటుబెల్ట్ ధరించాలని సూచించారు. అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, మద్యం సేవించి వాహనం నడపడం వంటి కారణాల వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రత్యేకంగా కంపెనీల్లో పనిచేసే కార్మికులు ఉదయం, రాత్రి షిఫ్ట్‌లకు వెళ్లే సమయంలో మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. రాత్రి సమయంలో రిఫ్లెక్టర్ జాకెట్లు ధరించడం, వాహనాల హెడ్‌లైట్లు, ఇండికేటర్లు సరిగా పనిచేస్తున్నాయో లేదో చూసుకోవాలని తెలిపారు. మొబైల్ ఫోన్ మాట్లాడుకుంటూ వాహనం నడపకూడదని హెచ్చరించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న జాగ్రత్తలు తీసుకుంటే పెద్ద ప్రమాదాలను నివారించవచ్చని ఎస్సై పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కుక్ పోలీస్ సిబ్బంది, కంపెనీ యాజమాన్యం, కార్మికులు పాల్గొన్నారు.

# బస్టాండ్ ఆవరణలో మద్యం సీసాల దర్శనం

## చర్యలు తీసుకోవాలని -గ్రామఉపసర్పంచ్ షన్నా, వార్డు సభ్యుల డిమాండ్.

**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో మీడియా టుడే మార్చి 31 :**
కొడకండ్ల మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో మద్యం బాబులకు అడ్డాగా మారుతోంది. బస్టాండ్ ఆవరణలో ఎక్కడ పడితే అక్కడ మద్యం తాగి పడేసిన సీసాలను సోమవారం స్థానిక ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యులు గుర్తించారు. ప్రయాణికులు వేచి ఉండే ప్రాంతంలో, బస్టాండ్ ఆవరణలో ఇలా మద్యం సీసాలు కుప్పలు కుప్పలు గా పడి ఉండటం పై వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అనంతరం ఆ సీసాలన్నింటినీ ఒక దగ్గరకు పోగు చేసి, పారిశుధ్యం పట్ల అశ్రద్ధ వహిస్తున్న తీరును నిరసించారు. పవిత్రమైన ప్రజా రవాణా కేంద్రాల్లో మద్యం సేవించడం వల్ల ప్రయాణికులు, ముఖ్యంగా మహిళలు మరియు విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. బస్టాండ్ ఆవరణలో నిఘా పెంచాలని, బహిరంగంగా మద్యం. సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని. పోలీసు మరియు ఎక్సైజ్. అధికారులను వారు కోరారు. గ్రామ పంచాయతీ సిబ్బంది బస్టాండ్ పరిసరాలను ఎప్పటికప్పుడు



శుభ్రం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ షన్న, వార్డు సభ్యులు, ఎదుల నవీన్ స్థానిక నాయకులు సింగారం ధర్మేంద్ర , బోదాసు సాయికుమార్ పిల్లల సాయి. తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రవల్లి లోచలివేంద్రం ప్రారంభించిన ఎస్ఐ దామోదర్



**మర్కుక్ మార్చ్ 31 (మీడియా టుడే)**

మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామంలో డొనేషన్ సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మర్కుక్ మండల ఎస్సై దామోదర్ మరియు ఎర్రవల్లి గ్రామ సర్పంచ్ కవిత రాళీమ్మోహన్ రెడ్డి విచ్చేసి ప్రారంభించారు. వేసవికాలంలో రహదారి నుండి వెళ్లే ప్రయాణికులకు దాహార్తి తీర్చడానికి చాలా ఉపయోగకరంగా ఉందన్నారు. అలాగే డొనేషన్ సంస్థ గత సంవత్సరం నుండి ఎన్నో సామాజిక కార్యక్రమాలు, నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరకులు, ఆర్థిక సహాయ సహకారాలు చేస్తుందని అభినందించారు. ఈ కార్యక్రమంలో డొనేషన్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ సి. హెచ్.గణేష్ జనరల్ సెక్రటరీ సి.హెచ్.పండరి ట్రెజరర్, మహమ్మద్ అజీజ్, డొనేషన్ సభ్యులు బిక్షపతి, నర్సింలు, వెంకటేష్, స్వామి, గోవర్ధన్ రెడ్డి ఆంజనేయులు యాదవ్ శ్రీశైలం యాదవ్ మరియు ఎర్రవల్లి గ్రామ పెద్దలు కిష్టా రెడ్డి వెంకటయ్య వార్డ్ మెంబెర్ లు కుంట శ్రీను కూర రాజు యువకులు భాస్కర్ పండరి బాలాచారి కృష్ణ నత్తి రామకృష్ణ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి క్రీడా పాఠశాల ఎంపిక పరీక్షలు నిర్వహణ

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు, మార్చి31(మీడియా టుడే):**
కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో మంగళవారం తెలంగాణ క్రీడా పాఠశాలలో నాలుగవ తరగతి ప్రవేశాల కోసం జిల్లా స్థాయి ఎంపిక పరీక్షలను నిర్వహించారు. ఈ ఎంపిక ప్రక్రియలో భాగంగా విద్యార్థులకు పలు శారీరక దృఢత్వం,నైపుణ్యాల ఆధారిత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థులకు ఎత్తు, బరువు కొలతలతో పాటు 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 6ఐ10 మీటర్ల షటిల్ రన్, 800 మీటర్ల పరుగు పందెం, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్ తదితర విభాగాలలో పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో మొత్తం 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో ప్రతిభ కనబరిచిన మొదటి పది స్థానాల్లో నిలిచిన విద్యార్థిని, విద్యార్థులను ఎంపిక చేసి, మొత్తం 20 మందిని వచ్చే నెల సికింద్రాబాద్ హాకీంపేటలో గల రాష్ట్ర స్థాయి క్రీడా పాఠశాలలో జరిగే తుది ఎంపికలకు పంపించనున్నట్లు జిల్లా క్రీడా శాఖ అధికారి పరందామరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.జి.ఎఫ్




నరేష్, కోచ్ మల్లికార్జున్, మంగీలాల్, స్టెల్లా, వేణుగోపాల్, యుగంధర్, సురేఖ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ పండుగలో పాల్గొన్న టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో మీడియా టుడే మార్చ్ 31:**
కొడకండ్ల మండలం కడగుట్ట తండా గ్రామంలో గ్రామస్థుల ఆహ్వానం మేరకు ఘనంగా నిర్వహించిన దుర్గమ్మ పండుగలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు. పండుగ సందర్భంగా గ్రామంలో నెలకొన్న ఆధ్యాత్మిక వాతావరణాన్ని ప్రశంసించిన ఆమె, ప్రజల ఐక్యతతో ఇలాంటి సంప్రదాయాలు కొనసాగడం సంతోషకరమని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ఎప్పుడూ తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సురేష్ నాయక్, ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత మరియు స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. గ్రామస్థులు ఝాన్సి రాజేందర్ రెడ్డి ఘన స్వాగతం పలికి, వారి పర్యటనపై ఆనందం వ్యక్తం చేశారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం



**వలిగొండ మార్చ్ 31 మీడియా టుడే**
మండల పరిధిలోని అరూరు గ్రామంలో బోగారం మైసమ్మ అనారోగ్యంతో మరణించగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వాకిటి అనంతరెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం వేములకొండ సర్పంచ్ ఏర్పుల వెంకటేశం తండ్రి మల్లయ్య మృతిచెందగా వారి కుటుంబాని పరామర్శించి ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సామరాంరెడ్డి,అరూర్ సర్పంచ్ సుక్క ముత్యాలు, పులిపలుపుల రాములు,గ్రామశాఖ అధ్యక్షుడు బుర్ర నరసింహ,ఎస్.కె రసూల్, ఆవుల స్వామి,వేముల అనిల్,బోగారం ధర్మయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిని పర్యటించిన సర్పంచ్ కవిత ప్రభంజన్ గౌడ్

**మీడియా టుడే న్యూస్**
**చిన్నంబావి, మార్చి 31**





చిన్నంబావి మండలంలోని అమ్మాయిపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ కవిత ప్రభంజన్ గౌడ్ ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసు కున్నారు. ఉప సర్పంచ్ ఆలేటి మాధవి మాధవరెడ్డి, వార్డు సభ్యులతో కలిసి గ్రామంలోని వీధులను సందర్శించారు. వీధి దీపాలు, మురుగు కాలువలు, మంచినీటి కొరత, ఇంకుడు గుంతలు వంటి సమస్యలను పరిశీలించారు. ఎస్సీ కాలనీలోని పూరి గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాల కష్టసుఖాలను తెలుసుకొని వారికి భరోసా ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం రెండో విడతలో అర్హులైన వారందరికీ ఇళ్లు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని సర్పంచ్ తెలిపారు. ఈ విషయాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషిచేస్తానన్నారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉన్నామని గ్రామ సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పాడి గేదె పొట్టలో బట్ట పీలికలు,సంచులు ప్లాస్టిక్ కవర్లు శస్త్రచికిత్సతో తొలగించిన అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య



**కోదాడ, మార్చి 31 (మీడియా టుడే)–:**
దినదినం జంతువుల పాలిట ప్రమాదకరంగా మారుతున్న ప్లాస్టిక్ వ్యర్థాలు ఈ మధ్యకాలంలో ఆవులు , గొర్రెలు, కోళ్లు, కుక్కలు,మేకల పొట్టల్లో తొలగించిన విషయం మరువనే లేదు. ఇప్పుడు ఒక పాడి గేదె పొట్టలో ప్లాస్టిక్ కవర్లతో పాటు పెద్ద ఎత్తున బట్టలు, గుడ్డ సంచులు దారాలు కూడా బైట పడడం చూస్తుంటే మానవ ఉపయోగిత వ్యర్థాలు జంతువుల పాలిట ఎంత ప్రమాదకరంగా మారుతున్నాయో అర్థం అవుతుంది. చింతలపాలెం మండలం నక్కగూడెం గ్రామానికి చెందిన రైతుపాడి గేదె వారం రోజులుగా మేత మేయకుండా పాలు ఆపి వేసింది. అందుబాటులో ఉన్న వైద్యం అందిస్తున్నా రోజు రోజుకి పొట్ట ఉబ్బుతూ పేడ వేయడం ఆపేసింది. పొట్ట బాగా ఉబ్బిపోవడం తో ఆయాసం వచ్చి పడుకోలేక గడ్డి తినక కడుపునొప్పితో విలవిలలాడుతుంటే మెరుగైన వైద్యం కోసం ఈరోజు కోదాడ ప్రాంతీయ పశువైద్యశాలకు తీసుకు వచ్చారు. గేదెను పరీక్షించిన అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య, ఎనిమిదవ నెల సూ డి తో ఉన్న గేదె పొట్ట నిండా గ్యాస్ పేరుకుపోయినట్టు గుర్తించారు. పొట్ట ఉబ్బి దూడకు కూడా శ్వాసకు ఇబ్బందిగా మారడంతో పొట్ట కి శస్త్ర చికిత్స నిర్వహించారు. పొట్ట తెరవడంతోనే ఒక్కసారిగా గ్యాస్ తో కసరు నలువైపులా ఎగసిపడింది. అనంతరం అరల పొట్టలో ఒక అర నుండి మరో అరకు కసరు వెళ్లకుండా అడ్డు పడిన వాటిని తీసి పరిశీలించగా పెద్ద మొత్తం లో బట్ట పీలికలు, గుడ్డ సంచులు, తాళ్లు, సుతీల్ దారాలు ప్లాస్టిక్ కవర్లు వడితిరిగి రాయిలాగా బిగదీసుకుపోయాయి. అతి కష్టం మీద అవన్నీ తొలగించి తిరిగి లోపల పొట్టని కండరాలను చర్మాన్ని కుట్లతో మూసి విజయవంతంగా శస్త్ర చికిత్స ముగించారు . చికిత్స అనంతరం ఆరోగ్యంగా తిరుగుతున్న గేదెని ఫాలో అప్ చికిత్సకోసం దగ్గరలోని బంధువుల ఇంటికి తరలించారు అనంతరం అసిస్టెంట్ డైరెక్టర్ మాట్లాడుతూ నక్కగూడెం కృష్ణా నది ఒడ్డున ఉన్నందున జనాలు వాడి పడేసిన బట్టలు సంచులు, ప్లాస్టిక్ తదితరాలు నీటి ప్రవాహానికి ఒడ్డుకు వస్తాయని గేదె అక్కడ మేయడానికి వెళ్లినప్పుడు అందులో ఉన్న వ్యర్థాలతో తినేసి ఉంటుందని కాలక్రమం లో అవన్నీ పేరుకుపోయి ఇప్పుడిలా ప్రమాదం ఏర్పడి ఉంటుందని, ప్రజలు వాడి పడేసే వస్తువులు అజాగ్రత్తగా పడేయరాదని, అలాగే జంతు యజమానులు తమ పశువులను వ్యర్థాలు పడేసిన ప్రాంతాల్లో మేపరాదని సూచించారు. శస్త్ర చికిత్సలో సిబ్బంది రాజు, రామకృష్ణ, సాగర్ , రాజేష్ పాల్గొన్నారు

# శాతవాహనలో ముగిసిన ఆహార విశ్లేషణపై కార్యశాల

**ఆహార పదార్థాలపై సమగ్ర విశ్లేషణ జరపాలి- ఆచార్య ఉమేశ్**







**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మార్చి 31 :** నగరంలోని శాతవాహన విశ్వవిద్యాలయంలో ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగంలో ఆహార విశ్లేషణ పద్ధతులు అనే అంశంపై రెండు రోజులకార్యశాల ఘనంగా ముగియగా సభాదక్షులు ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ రమాకాంత్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ కార్యశాలను బాగా వినియోగించుకున్నారని ఇలాంటి కార్యశాలలు ఇంకా జరగాలని అన్నారు. ముఖ్యఅతిథిగా ఉపకులపతి ఆచార్య ఉమేశ్ కుమార్ మాట్లాడుతూ ఆహార విశ్లేషణ పై జరిగిన ఈ కార్యశాల ఆహార పదార్థాల లక్షణాలను అధ్యయనం చేసే ప్రక్రియతో పాటు వివిధ రకాల పరిరక్షించే పద్ధతులను నేర్చుకోవటం మంచిదని దీనితో నాణ్యమైన ఆహారంతో పాటు పోషక పదార్థాలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని ఈ ఆహార విశ్లేషణ వల్ల విద్యార్థులలో పరిశోదన పద్ధతులను నేర్చుకోవటమే ప్రధాన లక్ష్యమని, వివిధ రకాల ఆహార పదార్థాలను సేకరించి నిలువచేసే విషయాలపై సమగ్రమైన పరిశోధనలు జరగాలని తెలియజేస్తూ రెండు రోజుల కార్యశాల వల్ల విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమన్నారు.ఫుడ్ సైన్స్ విభాగాధిపతి, కార్యశాల కన్వీనర్ డాక్టర్ జోసఫ్ రాజు మాట్లాడుతూ ఈ కార్యశాల వల్ల ఆధునిక పద్ధతులలో ఆహారాన్ని ఎలా నిలువ చేయాలో నేర్చుకోవడం జరిగిందని ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇది ఎంతో ఉపయోగకరమైనదని అన్నారు. ఈ రెండు రోజుల కార్యశాలలో నగరంలోని ఎస్.ఆర్.ఆర్ కళాశాల విద్యార్థులు జగిత్యాల లోని గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థులతో పాటు ఫుడ్ సైన్స్ అండ్ న్యూట్రిషన్ విద్యార్థులు పాల్గొనగా వారికీ ప్రశంసా పత్రాలు అందజేయగా అధ్యాపకులు డాక్టర్ హరిత, మస్రత్, సాయిప్రియ ఆ కళాశాల అధ్యాపకులు డాక్టర్ సరసిజ, డాక్టర్ రాజు, డాక్టర్ కిరణ్, డాక్టర్ మధు, డా.అజయ్, డాక్టర్ రమేష్ రెడ్డి, డాక్టర్ నరసింహచారి, డాక్టర్ మల్లారెడ్డి, శ్రీ విద్య పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి క్రీడా పాఠశాల ఎంపిక పరీక్షలు నిర్వహణ

**అనుభవాలు పంచుకున్న అధికారులు - ఆరోగ్యం, కుటుంబంతో సంతోషంగా జీవించాలని ఎస్పీ సూచన**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు, మార్చి31(మీడియా టుడే):** పోలీస్ శాఖలో దీర్ఘకాలంగా సేవలందించి పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఘనంగా సత్కరించారు. ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో శాలువాలు, పూలమాలతో వారికి సన్మానం చేశారు.కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్సై మీర్జా కమల్గా బేగ్, దమ్మపేట పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్సై వంక రామరాఘవయ్య, జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌కు చెందిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ పరిశిక మల్లికార్జున రావు పదవీ విరమణ పొందారు.ఈ సందర్భంగా అధికారులు తమ సేవా అనుభవాలను పంచుకున్నారు. ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ, పదవీ విరమణ అనంతరం కుటుంబంతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. పోలీస్ శాఖలో సేవలందించిన అనుభవాలను కొత్తగా చేరిన సిబ్బంది స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు.పదవీ విరమణ పొందిన సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే తెలియజేయాలని, ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టి వ్యాయామం, యోగా, ధ్యానం చేయాలని సూచించారు. వారికి ప్రశంసాపత్రాలు అందజేసి, ప్రభుత్వం నుంచి అందవలసిన ప్రయోజనాలు త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మంజ్యా నాయక్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, ఎంటిఓ సుధాకర్, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం: సర్పంచి మందుల నాగయ్య



**కోదాడ, మార్చి 31 (మీడియా టుడే)–:** గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని గుడిబండ గ్రామ సర్పంచి మందుల నాగయ్య అన్నారు. మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో 9 వ వార్డులో లో సీఎం శ్రీను బజారు సిసి రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన గ్రామ సర్పంచి మందుల నాగయ్య. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని అన్నారు. ఇట్టి కార్యక్రమం లో కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమాటి వర ప్రసాద్ రెడ్డి, గుడిబండ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇర్ల నరసింహ రెడ్డి, ఉప సర్పంచి ఇర్ల జయసింహ రెడ్డి, 9 వ వార్డు మెంబెర్ ధార అఖిల ప్రేమ్ చందు, కుక్కడపు సైదులు, సీఎం శ్రీను, కందికొండ నర్సయ్య, కందికొండ పవన్ కళ్యాణ్, మాదాసి నాగరాజు, పులి గామయ్య, పవన్, ప్రవీణ్, 8 వ వార్డు మెంబర్ పులి అనిత, 10 వ వార్డు మెంబర్ రోజా, 11 వ వార్డు మెంబర్ ఖాజా, 12 వ వార్డు మెంబర్ సక్రు, 7 వ వార్డు మెంబర్ సుహాసిని, పసుపులేటి గురవయ్య, కాలితిరిపి బాబు, మందుల జోసెఫ్, నెంబర్ దానియేలు, ఇస్సాకు, కరుణాకర్, మందుల రాంబాబు, ఇరుగు సురేష్, మంద సైదులు, మేస్త్రి లక్ష్మయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు


# మొగిలి పాలెం పాఠశాలలో 4 లక్షల వ్యయంతో డిజిటల్ క్లాస్‌రూమ్ ప్రారంభం






**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మార్చి 31 :** లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని మొగిలిపాలెం గ్రామం లో ఎంపీ యుపిఎస్ ఇస్లాంనగర్ (యు/ఎం) పాఠశాలలో డిజిటల్ క్లాస్‌రూమ్ ప్రారంభించి, పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆధునిక విద్యను ప్రోత్సహించేందుకు కంప్యూటర్లతో కూడిన డిజిటల్ క్లాస్‌రూమ్‌ను ప్రారంభించారు. నిరంతర విద్యుత్ సరఫరా కోసం ఇన్వర్టర్ మరియు బ్యాటరీ వ్యవస్థను ఏర్పాటు చేయడంతో పాటు, పాఠశాల కార్యకలాపాల కోసం సౌండ్ సిస్టమ్‌ను అందించారు. అదనంగా ఆఫీస్ టేబుల్స్, అల్మిరాలు, ప్రింటర్, వాటర్ ప్యూరిఫైయర్, వాటర్ ఫ్రిజ్ మరియు విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు కూడా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పంపిణీ చేసిన వస్తువుల మొత్తం విలువ ?4,00,000లకు పైగా ఉండటం విశేషం. గ్రామ ప్రజలు, విద్యార్థులు, తల్లిదండ్రుల సమక్షంలో రిబ్బన్ కట్టింగ్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ విద్య ప్రాముఖ్యతను వివరించి, లయన్స్ క్లబ్ సేవలను అభినందించారు.గ్రామీణ విద్యాభి వృద్ధికి తోడ్పడే ఈ కార్యక్రమం "సేవే లక్ష్యం (ాశీజవ్ శీ ావతీజవ)"అనే భావనను ప్రతిబింబించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొండ వేణుమూర్తి హాజరయ్యారు. సీనియర్ సభ్యుడు ప్రకాశ్ హోల్లా, లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ డా. భాస్కర్ మడేకర్ చారిటబుల్ ఐ హాస్పిటల్ ట్రస్టీలు కోల అన్నారెడ్డి, బొమ్మ పావన్, చిదుర సురేష్, తిమ్మాపూర్ ఎంఈఓ శ్రీ వి. శ్రీనివాస్ ,ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి వసీమ , ఉపాధ్యాయులు, ుూూాజ ప్రతినిధులు పాల్గొన్నారు. అధ్యక్షుడు ముక్క శరత్ కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మయడం శివకాంత్ (కార్యదర్శి), బట్టు వినోద్ (ఖజాంచి) తదితర సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రాజెక్టు ఆఫీసర్ సతీష్‌కి ఘన సన్మానం



**మణుగూరు,మార్చి31(మీడియా టుడే):** ఎస్ ఎం ఎస్ ప్లాంట్ డి వై జి ఎం ప్రాజెక్టు అధికారి బీ ఎన్ వీ సతీష్ కుమార్ ఉద్యోగ పదవీ విరమణ పొందిన సందర్భంగా మంగళవారం ప్లాంట్ అధికారులు, సిబ్బంది ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మేనేజర్, ఇంచార్జ్ ప్రాజెక్ట్ అధికారి భాస్కర్ రావు మాట్లాడుతూ.... ఏ అధికారికి అయినా పదవీ విరమణ సహజమని రానున్న రోజుల్లో కాలాన్ని ప్రశాంతంగా గడపాలని ఆకాంక్షించారు. ఉద్యోగ సమయంలో ప్రతి రోజూ విధులకు వచ్చి వెళ్ళే సమయాలు, పని ఒత్తిడి ఉంటాయని పదవి విరమణ అనంతరం పరిస్థితుల్లో మార్పులు వస్తాయని ఇకపై వాటిని జీవితంలో అలవాటు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ఆఫీసర్ సతీష్ దంపతులను ప్లాంట్ అధికారులు సిబ్బంది ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కెమిస్ట్ సాంబశివరాజు, ఆఫీస్ సూపరింటెండెంట్ యు నర్సింగరావు, కాంట్రాక్టర్ శ్రీనివాసరావు, సూపర్వైజర్ హరీష్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఏప్రిల్ 2న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** ఏప్రిల్ 2న ఉదయం 10 గంటలకు ఖమ్మం లకారం ట్యాంక్ బండ్ వద్ద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించి, వారి విగ్రహానికి పుష్పమాలంకరణ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిమంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమంలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు, కుల సంఘాల నాయకులు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# జూలూరుపాడు పాఠశాలల్లో కలెక్టర్ అంకిత్ ఆకస్మిక తనిఖీలు

**ఆహార నాణ్యత, సదుపాయాలపై తీవ్ర అసంతృప్తి.**

**కుళ్లిన కూరగాయలపై ఆగ్రహం.**

**ఆర్వో ప్లాంట్లు, బయోమెట్రిక్ యంత్రాల తక్షణ మరమ్మతులకు ఆదేశాలు.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు, మార్చి31(మీడియా టుడే):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,జూలూరుపాడు మండలంలోని పాఠశాలల్లో జిల్లా కలెక్టర్ అంకిత్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం,జూనియర్ కళాశాల, పడమటి నర్సాపురం గిరిజన బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యా ప్రమాణాలు, ఆహార నాణ్యత, తాగునీటి సదుపాయాలు, మౌలిక వసతులను పరిశీలించారు.కస్తూరిబా పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్న కలెక్టర్, మెనూ ప్రకారం ఆహారం అందకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. కిచెన్, డైనింగ్ హాల్‌ను పరిశీలించి ఆహార నాణ్యతను తనిఖీ చేశారు. చేతులు కడుక్కునే ప్రదేశంలో ట్యాపులు లేకపోవడం, ాూ ప్లాంట్ పనిచేయకపోవడంపై వివరణ కోరారు. ఒక వారం రోజుల్లో మరమ్మతులు పూర్తి చేయాలని ఆదేశించారు.పాఠశాల నిర్వహణ, సరుకుల సరఫరా, సిబ్బంది డ్యూటీలు, విద్యార్థుల హాజరు తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థుల పఠన సామర్థ్యాన్ని కూడా పరీక్షించారు.అనంతరం పడమటి నర్సాపురం గిరిజన బాలికల పాఠశాలలో తనిఖీలు నిర్వహించిన కలెక్టర్, కిచెన్,స్టోర్ రూమ్‌లో కుళ్లిన కూరగాయలు కనిపించడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వాటిని వెంటనే తొలగించాలని, భవిష్యత్తులో ఇలాంటి నిర్లక్ష్యం పునరావృతం కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.బియ్యం, ఇతర సరుకుల నాణ్యతను పరిశీలించిన కలెక్టర్, తాగునీటి సదుపాయాలు, హాజరు రిజిస్టర్‌లు, స్టాక్ వివరాలను తనిఖీ చేశారు. బయోమెట్రిక్ యంత్రాలు పనిచేయకపోవడంపై అసహనం వ్యక్తం చేస్తూ వెంటనే మరమ్మతులు చేయాలని లేదా తొలగించాలని సూచించారు.విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, పోషకాహారం అబినందించాలని ,తాగునీరు, పరిశుభ్రతపై నిర్లక్ష్యం సహించమని హెచ్చరించారు.పనిచేయని యంత్రాలు వెంటనే మరమ్మతులు చేయించాలని ,నిధులను విద్యార్థుల సౌకర్యాల కోసం వినియోగించాలని కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. పాఠశాలల్లో నాణ్యమైన సదుపాయాల కల్పనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు.

## షెడ్యూల్డ్ కులముల నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,మార్చి 31, 2026:** జిల్లాలోని షెడ్యూల్ కులమునకు చెందిన నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి ఆర్థిక పురోగతి పెంపొందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. రవాణా రంగం ఎలక్ట్రికల్ లో ఈ.వి. 2 వీలర్ ను 90 శాతం రాయితీ, 10 శాతం బ్యాంకు రుణం కల్పించి సగటు యూనిట్ ధర 1 లక్ష రూపాయలతో 180 యూనిట్లు, ఈ. వి. త్రిచక్ర వాహనం (సరుకు రవాణా/ప్రయాణికుల రవాణా) ను 70 శాతం రాయితీ, 30 శాతం బ్యాంకు రుణం కల్పించి సగటు యూనిట్ ధర 3 లక్షల రూపాయలతో 89 యూనిట్లు అందించడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ పథకాలలో సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్, వ్యవసాయ అనుబంధ భాగం ను 100 శాతం కార్పొరేషన్ రాయితీ కల్పించి సగటు యూనిట్ ధర 3 లక్షల రూపాయల నుండి 7 లక్షల రూపాయల వరకు 19 యూనిట్లు అందించడం జరుగుతుందని తెలిపారు. పశు సంవర్ధక పథకాలలో 70 శాతం కార్పొరేషన్ రాయితీ, 30 శాతం బ్యాంకు రుణం కల్పించి సగటు యూనిట్ ధర 2 లక్షల 40 వేల రూపాయలతో 96 యూనిట్లు అందించడం జరుగుతుందని తెలిపారు. శిక్షణ కార్యక్రమాలలో భాగంగా నిరుద్యోగ యువతీ యువకులకు తెలంగాణ స్కిల్ యూనివర్సిటీ / టామ్ కామ్/ ప్రధానమంత్రి అజయ్ పథకాల క్రింద జాతీయస్థాయి శిక్షణ సంస్థల ద్వారా వేతన ఉపాధి కొరకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు/ఆహార భద్రత కార్డు, కుల ధ్రువీకరణ పత్రం (తెలంగాణ ఏర్పడిన తర్వాత), ఆదాయ ధ్రువీకరణ పత్రం (మీ సేవ ద్వారా జారీ, వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి 1 లక్ష 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల రూపాయలకు లోబడి), వ్యవసాయేతర పథకాలకు అభ్యర్థుల వయసు 21-50 సం.లు, వ్యవసాయ పథకాలకు 21-60 సం.లు ఉండాలని తెలిపారు. శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్ (రవాణా రంగ పథకాలకు), షెడ్యూల్డ్ కులాల పారిశ్రామికవేత్తలు/ గిగ్ వర్కర్లకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, పట్టాదారు పాసు పుస్తకం (సోలార్ పంపు సెట్ కోసం కనీసం 2 ఎకరాల భూమి అవసరం), బోరు బావి, నీటి లభ్యతను నిర్ధారిస్తూ గ్రామ కార్యదర్శి నుండి ధ్రువీకరణ పత్రం సమర్పించాలని, సదరం సర్టిఫికెట్ (దివ్యాంగుల కొరకు), పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు ఉండాలని తెలిపారు. పాడి పశువుల పథకం కొరకు పశుగ్రాసం పెంచడానికి కనీసం 10 గుంటల సాగునీటి సౌకర్యం ఉన్న సొంత/కౌలు భూమి కలిగిన షెడ్యూల్డ్ కులముల లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఏప్రిల్ 8వ తేదీ లోగా ఒబిఎమ్మెస్ పోర్టల్ లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఆన్ లైన్ లో అప్ లోడ్ చేసిన దరఖాస్తులను డౌన్ లోడ్ చేసుకొని సరైన ధ్రువపత్రాలు జత చేసి సంబంధిత మండలం /మున్సిపాలిటీ కార్యాలయాలలో సమర్పించాలని, ఆసక్తి అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఖమ్మం జిల్లాలో పీసీపీఎన్డిటి చట్టం అమలుపై క్వార్టర్లీ సమావేశం నిర్వహణ

### -డీఎంహెచ్ఓ కార్యాలయం ఛాంబర్ ఐడిఓసి ఖమ్మం



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

ఖమ్మం జిల్లాలో పీసీపీఎన్డిటి చట్టం 1994 (గర్భధారణకు ముందు మరియు ప్రసవపూర్వ నిర్ధారణ పద్ధతులు మరియు లింగ ఎంపిక నిషేధ చట్టం)అమలు పై పీరియాడికల్ క్వార్టర్లీ సమావేశం డాక్టర్ డి రామారావు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి అధ్యక్షతన నిర్వహించబడిందిఈ సందర్భంగా ప్రారంభ ప్రసంగంలో డీఎంహెచ్ఓ మాట్లాడుతూ జిల్లాలో లింగ నిష్పత్తి తగ్గకుండ ఉండటం కోసం పీసీపీఎన్డిటి చట్టం 1994ను కచ్చితంగా అమలు చేయడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఆడ శిశు గర్భస్రావాలు,గర్భపాతాలు ,లింగ నిర్ధారణ వంటి చట్టవిరుద్ధ చర్యలపై కఠిన నిఘా అవసరమని తెలిపారు. ఈ చట్టాన్ని ఉల్లంఘించే వ్యక్తులు మరియు సంస్థలపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదని హెచ్చరించారుఫీల్డ్ స్థాయిలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు మరింత జాగ్రత్తగా ఉండి ఇటువంటి ఘటనలను గుర్తించి వెంటనే సమాచారాన్ని అందించాలని సూచించారు. అలాగే డిపిఆర్ఓ గౌస్, సేవ్ గర్ల్ చైల్డ్ పై అవగాహన కార్యక్రమాలు మరియు వ్యాసాలను ప్రచారం చేయాలని కోరారుజిల్లాలో మొత్తం 108 అల్ట్రాసౌండ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. రీన్యువల్స్ మరియు ఇతర సేవల కోసం 14 దరఖాస్తులు అలాగే సంస్థలు వివిధ సేవల కోసం దరఖాస్తు చేసిన విషయాలు సమావేశంలో చర్చించి వాటిని ఆమోదం కోసం గౌరవ కలెక్టర్ కి పంపించాలని నిర్ణయించారుపీసీపీఎన్డిటి చట్టం 1994ను ఉల్లంఘించే సంస్థలు మరియు వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు అర్హత కలిగిన రేడియాలజిస్ట్ లేదా గైనకాలజిస్ట్ మాత్రమే స్కాన్ కేంద్రాలను నిర్వహించాలి మరియు వారు ఫారం ఎఫ్ ను నిర్వహించాలి. ఈ సమావేశానికి జిల్లా వైద్య ఆరోగ్య సేవల సమన్వయ అధికారి డాక్టర్ రాజశేఖర్ ఎంసిహెచ్ ప్రోగ్రాం అధికారి అదనపు డీఎంహెచ్ఓ డాక్టర్ చందు నాయక్ పీడియాట్రిక్స్ విభాగాధిపతి డాక్టర్ బాబురత్నాకర్ డిపిఆర్ఓ గౌస్ డిసిపిఓ శ్రీమతి విశ్వవందన జాగృతి ఎన్జీవో నుండి కుముదిని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షురాలు డాక్టర్ రహీనా బేగం తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల గౌరవం కోసం మౌన పోరాటం

### రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య



**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి మార్చి 31** తెలంగాణ రాష్ట్రంలో అంగవైకల్యం గల వికలాంగుల పరిస్థితి ఇప్పటికీ ఆందోళనకరంగానే కొనసాగుతోంది. సాంకేతికంగా దేశం అభివృద్ధి దిశగా దూసుకెళు న్నప్పటికీ, సమాజంలో ఈ వర్గం మాత్రం మౌలిక హక్కుల కోసం మౌన పోరాటం సాగించాల్సిన పరిస్థితి నెలకొంది. రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య మాట్లాడుతూ, కుటుంబం నుంచి ప్రారంభమై సమాజం, ప్రభుత్వ వ్యవస్థల వరకు వికలాంగులు అనేక రకాల వివక్షను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా కుటుంబ వ్యవస్థలోనే వారికి మొదటి దెబ్బ తగులుతోందని పేర్కొన్నారు. “ఇతనికి ఏమీ చేతకాదు” అనే భావనతో కుటుంబ సభ్యులే వారిని చిన్నచూపు చూస్తూ, పూర్తిగా ఆధారపడే పరిస్థితిలోకి నెట్టేస్తున్నారని విమర్శించారు.కొన్ని ప్రాంతాల్లో వికలాంగులను కుటుంబ సభ్యులే బస్టాండ్లు, రద్దీ ప్రదేశాల్లో వదిలి అడుక్కోవడానికి బలవంతం చేస్తున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయని తెలిపారు. రోజు సంపాదించిన డబ్బును సాయంత్రం ఇంటికి తీసుకెళ్లించి, కనీస అవసరాలు మాత్రమే తీర్చడం వంటి అమానుష పరిస్థితులు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం అందిస్తున్న సహాయం కూడా పరిమితంగానే ఉందని విమర్శలు వినిపిస్తున్నాయి. నెలవారీ పెన్షన్ ఇచ్చే దాకా మాత్రమే పరిమితమవుతూ, వికలాంగులకు స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించడంలో స్పష్టమైన ప్రణాళికలు కనిపించడం లేదన్నారు. స్వయం ఉపాధి కోసం అవసరమైన శిక్షణ, రుణ సదుపాయాలు, మార్కెట్ అనుసంధానం లేకపోవడం వల్ల వారు ఆర్థికంగా ఎదగలేకపోతున్నారని పేర్కొన్నారు.రవాణా రంగంలో పరిస్థితి మరింత దయనీయంగా ఉందన్నారు. ఉచిత బస్సు పాస్‌లు ఉన్నప్పటికీ, బస్సులు స్టాప్ వద్ద ఆగకపోవడం, ముందుకు వెళ్లి ఆపడం, ఎక్కే వరకు వేచి చూడకపోవడం వంటి సమస్యలు తరచూ ఎదురవుతున్నాయని తెలిపారు. వికలాంగులకు కేటాయించిన సీట్లు కూడా అందుబాటులో లేకపోవడం వల్ల ప్రయాణంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.ఇతర వర్గాలకు విస్తృతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం, వికలాంగుల విషయంలో మాత్రం సమగ్ర దృష్టి పెట్టడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. సకలాంగులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తూ, వికలాంగులకు పరిమిత అవకాశాలు ఇవ్వడం అసమానతకు నిదర్శనంగా ఉందన్నారు.వికలాంగుల సాధికారత కోసం తక్షణ చర్యలు అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. అన్ని బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించడం, రాంపులు, ప్రత్యేక సీట్లు వంటి మౌలిక వసతులు ఏర్పాటు చేయడం, స్వయం ఉపాధి పథకాలు ప్రవేశపెట్టడం, ఉద్యోగాలు మరియు రాజకీయాల్లో కనీసం 5 శాతం రిజర్వేషన్ అమలు చేయడం, కుటుంబ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వంటి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.వికలాంగులు గౌరవప్రదమైన జీవితం గడపాలంటే సమాజ దృక్పథంలో మార్పు, ప్రభుత్వాల చిత్తశుద్ధి, మరియు వారి సంఘటిత పోరాటం అవసరమని సామాజిక కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. రోడ్లపైకి వచ్చి తమ హక్కుల కోసం పోరాడితేనే మార్పు సాధ్యమవుతుందని హెచ్చరిస్తున్నారు.

# మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,మార్చి 31, 2026:**

రాష్ట్రంలోని మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి, ఆర్ టి సి మంచిర్యాల డిపో మేనేజర్, జిల్లా మహిళా సమాఖ్య ప్రతినిధి అనితలతో కలిసి ఎ పి ఎం లు, డి పి ఎం లు, స్వయం సహాయక సంఘాల మహిళలతో మహాలక్ష్మి పథకం అమలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలో ఉచిత బస్సు ద్వారా రాష్ట్రంలోని మహిళలకు దాదాపు 10 వేల కోట్ల రూపాయల లబ్ధి చేకూరిందని తెలిపారు. రాష్ట్రంలోని ఏ ప్రాంతం నుండి ఏ ప్రాంతానికైనా ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలకు నగదు పొదుపు జరుగుతుంని, తద్వారా ఆ నగదును కుటుంబ పోషణ నిమిత్తం వినియోగించవచ్చని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు పథకంలో మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ మహిళల పేరిట పథకం అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని, 500 రూపాయలకే రాయితీ గ్యాస్ సిలిండర్ అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యారంగ అభివృద్ధిలో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలో స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వామ్యులను చేస్తూ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారని, తద్వారా ప్రభుత్వ పాఠశాలలలో దాదాపు 5 వేల మంది విద్యార్థుల సంఖ్య పెరిగిందని అభినందించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో ప్రహరీ గోడ, వంటశాల, త్రాగునీరు, అదనపు గదులు ఇతరత్రా అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు గుణాత్మక విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యా సంవత్సరం ప్రారంభం రోజున స్వయం సహాయక సంఘాల మహిళలచే తయారు చేయబడిన ఏకరూప దుస్తులను సకాలంలో విద్యార్థులకు అందించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. విద్య, వైద్య రంగాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక అభివృద్ధి దిశగా 16 బస్సులు వస్తున్నాయని, ఆర్ టి సి సంస్థకు లీజ్ కి ఇవ్వడం ద్వారా అదనపు ఆదాయం చేకూరుతుందని తెలిపారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చేపట్టిన ఇందిరా మహిళ శక్తి భవన్ నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని, రాష్ట్రంలో ప్రథమంగా నిర్మాణం పూర్తి చేయబడి ప్రారంభానికి సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. ఈ భవన్ లో స్వయం సహాయక సంఘాల సభ్యులు సమావేశాలు నిర్వహించుకోవచ్చు అని, శిక్షణ తరగతులు ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. మహిళల సంక్షేమం దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని అన్నారు. మహిళను కుటుంబ పెద్దగా నిర్ధారించి అన్ని ప్రభుత్వ పథకాలను అమలు చేసే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డులను మహిళల పేరిట జారీచేసి చౌక ధరల దుకాణాల ద్వారా సన్నబియ్యం అందించడం జరుగుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాలు అన్ని వ్యాపార రంగాలలో అభివృద్ధి చెందే దిశగా బ్యాంకు లింకేజీ ద్వారా వడ్డీ లేని రుణాలను అందించడం జరుగుతుందని, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు.ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ మహాలక్ష్మి ఉచిత బస్ సౌకర్యం కల్పించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జన్నారం మండల కేంద్రానికి చెందిన స్వయం సహాయక సంఘం మహిళా సభ్యురాలు వరలక్ష్మి మాట్లాడుతూ తాను గతంలో ఎక్కడికైనా వెళ్లాలి అంటే డబ్బుల గురించి ఇబ్బందులు పడాల్సి వచ్చేదని, ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా అందించిన ఉచిత బస్సు ప్రయాణంతో జిల్లా కేంద్రానికి, బంధువుల ఇండ్లకు, పనుల నిమిత్తం వెళ్లేందుకు ఆధార్ కార్డు తీసుకొని వెళ్లడంతో ప్రయాణ ఖర్చులు ఆదా అవుతున్నాయని తెలిపారు జైపూర్ మండల కేంద్రానికి చెందిన స్వయం సహాయక సంఘం సభ్యురాలు మాట్లాడుతూ మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం ద్వారా తనకు సంవత్సరానికి దాదాపు 40 వేల రూపాయలు మిగులుతు న్నాయని, రోజువారి పనిమీద తమ గ్రామం నుండి మంచిర్యాలకు వెళ్లాలంటే 100 రూపాయలు ఖర్చు అయ్యేదని, నెలలో 20 సార్లకు పైగా ప్రయాణం చేయవలసి ఉంటుందని తెలిపారు. తద్వారా నెలకు 2 వేల రూపాయల చొప్పున ఆదా అవుతుందని, పని నిమిత్తంతో పాటు బంధువుల ఇండ్లకు, దేవాలయాలకు సంతోషంగా వెళుతున్నానని, ఉచిత బస్సు ప్రయాణం ద్వారా పొదుపు అయిన డబ్బులను కుటుంబ అవసరాలకు వినియోగిం చుకోవడంతో పాటు సంఘంలో పొదుపు పెంపొందిం చుకుంటున్నానని తెలిపారు.బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామానికి చెందిన లత ప్రభుత్వం చేపట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా తాను ఇప్పటివరకు 20 వేల రూపాయల వరకు లబ్ధి పొందానని తెలిపారు. శుభకార్యాలకు, షాపింగ్ కు, దేవాలయాలకు, పిల్లల ఆసుపత్రులకు, బంధువుల కార్యక్రమాలకు వెళ్లేందుకు ఉచిత బస్సు ప్రయాణం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. మహిళ సంఘాలకు ప్రభుత్వం ఆర్థిక చేయూతతో పాటు వివిధ వ్యాపార రంగాలలో అందిస్తున్న ప్రోత్సాహంతో వ్యాపార రంగాలలో మహిళల భాగస్వామ్యం పెరుగుతుందని, తద్వారా మరింత అభివృద్ధికి సాధ్యమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సవరణపై అవగాహన సమావేశం

**మందమర్రి / మీడియా టుడే మార్చి 31 2026:** మందమర్రి మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ -- 2026 కార్యక్రమానికి సంబంధించి మండల తహసీల్దార్ సతీష్ కుమార్ సమావేశంలో వివరాలు తెలిపారు.మండలంలోని ప్రతి ఓటరు తమ ఓటరు గుర్తింపును తప్పనిసరిగా సరిచూసుకుని, బూత్ లెవల్ ఆఫీసర్ కు ఎన్యూమరేటర్ ఫారంలో పూర్తి వివరాలతో సమర్పించాలని ఆయన సూచించారు. ఓటరు గుర్తింపు కార్డులో ఏవైనా పొరపాట్లు ఉన్నట్లయితే వాటిని




సరిచేసుకోవాలని తెలిపారు.బూత్ స్థాయిలో సహాయకులుగా పని చేయడానికి బూత్ లెవల్ ఏజెంట్లు (దీూూ )ను నియమిస్తారని, వారి సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో ప్రతి ఓటరు పాల్గొని సహకరించాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ సంతోష్తో పాటు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు

# అధికార పార్టీ ఎమ్మెల్సీ విజయశాంతి చిత్రపటానికి పాలాభిషేకం

### తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ( రిజిస్టర్డ్ )



ఖమ్మం మార్చి 31 ఖమ్మం మయూరి సెంటర్ అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (రిజిస్టర్డ్) ఆధ్వర్యంలో అధికార పార్టీ ఎమ్మెల్సీ విజయశాంతి ఫోటోకి పాలభిషేకం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ( రిజిస్టర్డ్ ) రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె వి కృష్ణారావు పాల్గొని మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు మౌనం వీడలాని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను అమలు చేయని పక్షంలో రాబోయే కాలంలో తగిన ఫలితం అనుభవించక తప్పదని హెచ్చరించారు గత ప్రభుత్వంలో కూడా అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు అసెంబ్లీ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల యొక్క ఆవేదనను అర్థం చేసుకొని ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను గురించి మాట్లాడిన అధికార పార్టీ ఎమ్మెల్సీ విజయశాంతికి ఉద్యమకారుల అందరి తరఫున ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపారు. ఇలాగే ప్రతి ఒక రాజకీయ పార్టీ, వివిధ కుల సంఘం నాయకులు గళం విప్పి ఉద్యమకారుల తరఫున నిలబడి తమకు న్యాయం జరిగేంతవరకు సహాయ సహకారాలతో పాటు మద్దతు తెలపాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మేనిఫెస్టో లో ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల స్కీంలో భాగంగా ఆరోవ గ్యారెంటీగా ప్రతి ఉద్యమకారునికి 250 చదరపు గజాల స్థలం ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు మరియు 25 వేల రూపాయలను పెన్షన్స్ సౌకర్యంగా కలపిస్తా మన్నారు కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అయినా వాగ్దానాలను నెరవేర్చకపోవడం బాధగా అనిపించిందని ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారని ఉద్యమ కారులకు ప్రయారిటీ ఇచ్చి ఉంటే గౌరవంగా ఉండేదని అభిప్రాయపడ్డారు దీనిపై కమిటీ వేస్తామని ప్రభుత్వం చెబుతోందని దాంతో మరింత ఆలస్యమవుతుందని విజయశాంతి తెలిపారు దానిపై ఉద్యమకారులందరూ హార్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గుంతేటి వీరభద్రం, దాసరి శ్రీనివాస్ తెలంగాణ ఉద్యమకారుడు, రడశీ సురేష్, లింగన బోయిన సతీష్, బత్తిన మధుగౌడ్, రవిచంద్ర చౌహాన్, ఎస్ డి బురాన్, ఆసిఫ్, దరిపల్లి వీరబాబు, భుక్య శ్రీనివాస్ నాయక్, అజ్మీరా వీరన్న నాయక్, ఎస్.కే.సలీం, గాజుల రవి, మెట్టు వెంకటేశ్వర్లు, దొడ్డా శ్రీనివాస్ రెడ్డి, రవీంద్ర నాయక్ , కొట్టే ఉపేందర్, గాలి రాము గౌడ్, యాకుబ్, బచల పద్మాచారి, యస్.కే. నాగులు మీరా తదితరులు పాల్గొన్నారు .

# గ్రామ/వార్డు సభలను పకడ్బందీగా నిర్వహించాలి

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,మార్చి 31, 2026:**



ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గ్రామసభలు/వార్డు సభలు పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ శాఖల కార్యదర్శులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులతో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించే గ్రామసభలు/వార్డు సభల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఏప్రిల్ 2వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ప్రణాళిక ప్రకారం గ్రామసభలు/వార్డు సభలు నిర్వహించాలని, ఈ సభలకు స్థానిక ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని తెలిపారు. గ్రామసభలు/వార్డు సభలు మొదటగా తెలంగాణ గీతంతో ప్రారంభించి, సంబంధిత సర్పంచులు, కౌన్సిలర్లు/కార్పొరేటర్ల ప్రారంభ ఉపన్యాసం తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశం చదివి వినిపించాలని తెలిపారు. గ్రామసభలు/వార్డు సభలలో సంబంధిత గ్రామ/వార్డు ప్రజలకి రాష్ట్ర ప్రభుత్వ అందిస్తున్న పథకాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. రైతు భరోసా, గృహజ్యోతి పథకంలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ తదితర రాష్ట్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాలు చదివి వినిపించాలని తెలిపారు. అర్హులైన వారికి పథకాలను అందించేందుకు తీసుకోవలసిన చర్యలపై ప్రజలకు వివరించాలని తెలిపారు. సభలలో ప్రజలతో మాట్లాడించాలని, గ్రామసభల కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2వ తేదీ నుంచి ప్రారంభించే ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకం, ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థులకు అల్పాహార పథకం, మధ్యాహ్న భోజన పథకాలపై ప్రజలకు వివరించాలని తెలిపారు. సాంస్కృతిక శాఖ ద్వారా ప్రతి జిల్లాలో కళాకారులు అందుబాటులో ఉన్నారని, వారి ద్వారా ప్రచారం నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించుకోవాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు ఇకపై మ్యానువల్ టోకెన్ల జారీ ఉండదని, ఏప్రిల్ 1వ తేదీ నుండి ఇసుక రవాణాను ఆన్ లైన్ ద్వారా నిర్వహించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గ్రామసభలు/వార్డు సభల నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేయడం జరిగిందని, సంబంధిత ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్ల ద్వారా సభలు నిర్వహించే ప్రాంతాలలో ఫ్లెక్సీలు/బ్యానర్లు ఏర్పాటు చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశం కొరకు ఆడియో సిస్టం ఏర్పాటు చేస్తామని తెలిపారు. మహిళలకు, పురుషులకు ప్రత్యేక ఏర్పాట్లు, త్రాగునీరు సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. గ్రామసభలు/వార్డు సభలలో స్థానిక ప్రజా ప్రతినిధుల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,మార్చి 31, 2026:**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికా కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ 24వ డివిజన్ నస్పూర్ పరిధిలోని తాళ్లపల్లి, సింగాపూర్, గుత్తేదారుపల్లి ప్రాంతాలలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్ తో కలిసి పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణ, అభివృద్ధి పనుల అమలు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న బయో మైనింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని, ఆండాళమ్మ కాలనీ డంపింగ్ యార్డులో బయో మైనింగ్ పనులు పూర్తి అయ్యాయని, ఈ ప్రాంతంలో త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తాళ్లపల్లి, సింగాపూర్ రిహాబిలిటేషన్, రీ సెటిల్మెంట్ కాలనీలో సందర్శించి పారిశుద్ధ్య పరిస్థితులు, మురుగు కాలువ వ్యవస్థ నిర్వహణ పరిశీలించి క్రమం తప్పకుండా శుభ్రత చర్యలు చేపట్టాలని, డివిజన్ పూర్తి పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై స్థానిక ప్రజలతో మాట్లాడి సంక్షేమ పథకాల అమలు వివరాలను తెలుసుకున్నారు. రుణాల మంజూరు విషయంలో తలెత్తిన ఇబ్బందులు, పారిశుద్ధ్య సమస్యలను జిల్లా అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు క్షేత్రస్థాయిలో పని చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందేలా పర్యవేక్షించాలని తెలిపారు. అనంతరం నెన్నెల మండలంలోని గ్రామపంచాయతీలలో పర్యటించి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలుతీరును పరిశీలించారు. చెత్త సేకరణ, అంతర్గత రహదారుల శుభ్రత, మురుగు కాలువల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, గ్రామ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా క్రమం తప్పకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి లబ్ధిదారులు నిబంధనల ప్రకారం నిర్ణీత విస్తీర్ణంలో ఇండ్లు నిర్మించుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని తెలిపారు. లబ్ధిదారులతో మాట్లాడగా బిల్లుల మంజూరులో ఆలస్యం జరుగుతుందని అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న రేషన్ కార్డులు, గృహ జ్యోతి ఇతర సంక్షేమ పథకాల అమలు వివరాలను తెలుసుకొని పథకాల నిర్వహణలో తలెత్తిన సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ 24వ డివిజన్ కార్పొరేటర్, నెన్నెల మండల పరిషత్ అభివృద్ధి అధికారి హై, మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రతిబింబించేలా గ్రామసభ నిర్వహణ

**-డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు**

**-ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని కలెక్టర్లు సమీక్షిస్తూ విజయవంతంగా అమలు చేయాలి**

**-ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం అమలు, గ్రామసభ నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్షించిన డిప్యూటీ సిఎం.**







**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రతిబింబించేలా గ్రామసభ నిర్వహించాలని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు మంగళవారం హైదరాబాద్ నుంచి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం అమలు, ఏప్రిల్ 2న నిర్వహించే గ్రామ, వార్డుసభల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణా రావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి ఖమ్మం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామసభల నిర్వహణ, ప్రజలకు అందించే సమాచారం ఒకే రీతిన ఉండాలని, గ్రామ సభలకు వార్డు మెంబర్ నుంచి ఎంపీ, ఎమ్మెల్యే ల వరకు ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని అన్నారు.గ్రామసభలో ముఖ్యమంత్రి సందేశం, ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల పేర్లను చదివి వినిపించాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డు, సన్న బియ్యం సరఫరా, గిరిజన రైతులకు ఉచిత పంపు సెట్లు వంటి వివిధ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్న లబ్ధిదారుల చేత గ్రామ సభలలో మాట్లాడించాలని అన్నారు.జూన్ 2 నుంచి ప్రారంభించే ఇందిరమ్మ జీవిత భీమా పథకం, ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు అల్పాహార కార్యక్రమంతో పాటు, పాలు, రాగి జావా అందించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం వివరించాలని అన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ విస్తృతంగా ప్రచారం జరిగేలా చూడాలని అన్నారు. సాంస్కృతిక శాఖ కళాకారులను ఉపయోగిస్తూ ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం కల్పించేందుకు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని అన్నారు.గ్రామాలకు ప్రభుత్వం భారీ ఎత్తున విడుదల చేసిన నిధులను గ్రామ అభివృద్ధికి వినియోగించాలని డిప్యూటీ సీఎం సూచించారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు కలెక్టర్లు సమీక్షిస్తూ విజయవంతంగా అమలు చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశాలు జారీ చేశారు.సీఎస్ కె. రామకృష్ణా రావు మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మార్చ్ 6 నుంచి 15 వరకు నిర్వహించిన పెండింగ్ ఫైల్స్ సత్వర పరిష్కారం, పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమానికి మంచి స్పందన వచ్చిందని, అదే స్ఫూర్తితో ఏప్రిల్ 2న గ్రామ, వార్డు సభలు విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు.ప్రతి జిల్లాలో గ్రామ సభలు ఎలా జరుగుతున్నాయి అనే అంశంపై రిపోర్టు అందించాలని కలెక్టర్ లను ఆదేశించారు.

గ్రామ సభలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనేలా చూడాలని, స్థానిక ప్రజా ప్రతినిధులు తప్పనిసరిగా గ్రామసభలో ఉండాలని అన్నారు.గ్రామ సభలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, వివిధ పథకాల లబ్ధిదారుల వివరాలు తెలియ జేయాలని అన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలను ప్రజలకు వివరించాలని అన్నారు. గ్రామసభ తరహాలో మున్సిపాలిటీ వార్డులో సైతం సభలు నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు ప్రస్తుత బడ్జెట్ లో ప్రతిపాదించిన వివిధ పథకాలకు సంబంధించిన మార్గదర్శకాలను కూడా గ్రామ,వార్డు సభలలో ప్రజలకు వివరించా లని అధికారులకు సూచించారు. అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ

మున్సిపాలిటీలలో ప్రజలందరికీ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం తెలిసే విధంగా వార్డు సభలు నిర్వహించాలని అన్నారు. పట్టణాలలో జరిగే సభలకు స్థానిక ఎమ్మెల్యే ఇతర ప్రజా ప్రతినిధులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, సిపిఓ శ్రీనివాస్, డిపిఓ రాంబాబు, డివిజనల్ పంచాయతీ అధికారిణి విజయలక్ష్మి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బర్దిపూర్‌లో పౌరహక్కుల దినోత్సవం.. చట్టాలపై అవగాహన కల్పించిన అధికారులు

**టేక్మాల్: మార్చి 31 (మీడియా టుడే)**



సమాజంలో ప్రతి ఒక్కరూ సమానమేనని, కులమతాలకతీతంగా సామరస్యంగా జీవించినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమని రెవెన్యూ మరియు పోలీస్ అధికారులు పేర్కొన్నారు. మంగళవారం మెదక్ జిల్లా, టేక్మాల్ మండల పరిధిలోని బర్దిపూర్ గ్రామంలో 'పౌరహక్కుల దినోత్సవం' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఐ సాయి శ్రీకాంత్, స్థానిక పోలీసు అధికారులు పాల్గొని గ్రామస్థులకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టాలపై విస్తృత అవగాహన కల్పించారు.కులమతాల పేరుతో ఒకరినొకరు దూషించుకోవడం చట్టరీత్యా నేరమని, అందరూ సోదరభావంతో మతసామరస్యాన్ని చాటాలని అధికారులు కోరారు. ఎవరైనా ఇతరుల హక్కులకు భంగం కలిగించినా లేదా వివక్షకు గురిచేసినా వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సామరస్యపూర్వక జీవనం అనేది కేవలం ఒకరి బాధ్యత కాదని, అది సమాజంలోని ప్రతి పౌరుడి ప్రాథమిక బాధ్యతని అధికారులు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసిన మానవ హక్కుల సంఘం సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పవన్

**టేక్మాల్: మార్చి 31 (మీడియా టుడే)**



మెదక్ జిల్లా టేక్మాల్ మండలానికి చెందిన మానవ హక్కుల సంఘం సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పవన్ సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ గారిని మంగళవారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి మానవ హక్కుల గురించి మాట్లాడడం జరిగింది దానికి ఎస్పీ స్పందించి ప్రజల హక్కులను ఎవరైనా నిర్లక్ష్యం చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు

## పోగులను పల్లి లో ఐదు లక్షల ఎన్ఆర్జిఎస్ నిధులతో సిసి రోడ్డు పనులు ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్



**టేక్మాల్: మార్చి 31 (మీడియా టుడే)**

టేక్మాల్ మండలం ఎల్లంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పొగుల వెంకటపురంలో శ్రీ .మంత్రి వర్యులు శ్రీ.దామోదర రాజనర్సింహ గారి ఆదేశాల మేరకు 5 లక్షల ఎన్ఆర్ఈజీ ఎస్ నిధులతో సి.సి రోడ్డు పనులను ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు నిమ్మ.రమేష్.సర్పంచ్. ఉప్పరి .మమత నవీన్ ...ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ కాంగ్రెస్ అధ్యక్షులు మాజర్,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి విద్యాసాగర్, ఉప సర్పంచ్ కిషన్, ఘావీజ డైరెక్టర్ రాజేష్ గౌడ్ ,కాంగ్రెస్ నాయకులు కిష్టయ్య, నరేందర్,శ్రీను,వెంకయ్య, వార్డు సభ్యులు,నాయకులు పాల్గొన్నారు..

## శేరిలింగంపల్లిలో చలివేంద్రం ప్రారంభం
## బాటసారుల దాహార్తి తీర్చడమే లక్ష్యం




**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ మార్చి 31:**
మండుతున్న ఎండలు వేళ బాటసారుల దాహార్తిని తీర్చేందుకు శేరిలింగంపల్లి ఆదర్శనగర్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ ప్రారంభించారు. గుణశేఖర్ ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడం గొప్ప కార్యమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని కొనియాడారు. ఈ చలివేంద్రం స్థానిక ప్రజలకు మరియు బాటసారులకు ఎంతో ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు.

## శ్రీ వేంకటేశ్వర స్వామి ని దర్శించుకున్న చిర్రా రవీందర్ యాదవ్

**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ మార్చి 31:**



తిరుమల గిరిపై కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామివారిని శేరిలింగంపల్లి ఉద్యమ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ దర్శించు కున్నారు. స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పవిత్ర తిరుమల క్షేత్రంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీవారి సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిర్రా రవీందర్ యాదవ్ కి ఆలయ అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం తిరుమల నుంచి చిర్రా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం సాదించాలి అని శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని వేడుకున్నట్లు వెల్లడించారు. అలాగే గ్రేటర్ హైదరాబాద్ లో జరగనున్న ఎన్నికల్లోను పార్టీ విజయం సాధించాలని కోరుకున్నట్లు తెలిపారు. శేరిలింగంపల్లిలోని అన్నీ డివిజన్ లల్లో గులాబీ జెండాను ఎగరవేస్తాము అని ఉద్యమ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

## కొత్తగూడ శ్మశాన వాటిక వద్ద ఉద్రిక్తత

**శ్మశాన వాటిక తొలగింపును అడ్డుకుంటున్న స్థానికులు**

**హైడ్రా, పోలీసులతో వాగ్వాదం**

**కొండాపూర్ మీడియా టుడే న్యూస్ మార్చి 31 :**




పూర్వికుల జ్ఞాపకాలను ఎలా చెరిపేస్తారంటూ కొత్తగూడ గ్రామస్థులు హిందూ శ్మశాన వాటికి వద్ద ఆందోళనకు దిగారు. రోడ్డు విస్తరణలో భాగంగా కొత్తగూడ శ్మశాన వాటిక తొలగింపు కోసం జీహెచ్ఎంసీ, హైడ్రా బృందాలు పోలీస్ బందోబస్తు తో కూల్చివేతకు రంగం సిద్ధం చేసుకుంది. సమాచారం అందుకున్న గ్రామస్థులు శ్మశాన వాటిక వద్దకు చేసుకుని పూర్వికుల జ్ఞాపకాలను ఎలా తొలగిస్తారంటూ ఆందోళనకు దిగారు. శ్మశాన వాటికను తలగించవద్దంటూ వేడుకుంటున్నారు. కుటుంబీకులకు శ్మశానం దేవాలయంతో సమానమేనని, పూర్వికుల సమాధులను ఎలా కులుస్తారంటూ అడ్డుకుంటున్నారు.

# నిరంతర అధ్యయనం, ఆచరణతో ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలి

## -జార్జిరెడ్డి పిడిఎస్ యు




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
అధ్యయనం, ఆచరణతోనే విద్యార్థులు,యువత ఉన్నత లక్ష్యాలు చేరుకుంటారని జార్జి రెడ్డి పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్.ఎస్. నాగేశ్వర రావు అన్నారు.పోటీ ప్రపంచంలో విద్యార్థుల సమస్యలు- సవాళ్లు అంశం పై అవగాహన సెమినార్ ను జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విస్తృత స్థాయిలో అవగాహన సెమినార్ నిర్వహించారు .ఈ కార్యక్రమానికి జార్జి రెడ్డి పి.డి.ఎస్.యూ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మందా సురేష్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూరాష్ట్ర అధ్యక్షుడుడాక్టర్ ఎస్.నాగేశ్వర రావు మాట్లాడుతూ ప్రస్తుత గ్లోబల్ పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను విశ్లేషించారు. విద్యార్థుల్లో పెరుగుతున్న మానసిక ఒత్తిడి, నిరుద్యోగ భయం, ప్రైవేటీకరణ వల్ల పెరుగుతున్న విద్యా ఖర్చులు, నైపుణ్యాల లోపం వంటి అంశాలను ప్రస్తావిస్తూ, విద్యార్థులు సమగ్ర అవగాహనతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.అలాగే, సోషల్ మీడియా ప్రభావంపై ప్రత్యేకంగా మాట్లాడుతూ, సోషల్ మీడియాను కేవలం వినోదానికి పరిమితం కాకుండా విద్యా, సామాజిక చైతన్యానికి ఉపయోగించుకోవాలని సూచించారు. సోషల్ మీడియా విద్యార్థుల ఆధీనంలో ఉండాలి కానీ విద్యార్థులు, యువత సోషల్ మీడియా ఆధీనంలోకి వెళ్లకూడదని, అది వారి సమయం, ఆలోచనలను నియంత్రించే స్థితికి వెళ్లకుండా జాగ్రత్తపడాలని హెచ్చరించారు సమాజంలో ఎదురవుతున్న నిరుద్యోగం, ప్రైవేటీకరణ, అసమానతల విద్యా వంటి విధానాలను సంఘటితంగా, సామూహికంగా ఎదుర్కోవాలని సూచించారు. అధ్యయనం, పోరాటం లక్ష్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. విశిష్ట అతిథులుగా పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ భానోత్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు పోటీ ప్రపంచంలో నిలబడాలంటే కేవలం పాఠ్యాంశాల జ్ఞానం మాత్రమే కాకుండా సామాజిక అవగాహన, వ్యక్తిత్వ వికాసం కూడా అవసరమని తెలిపారు. డిగ్రీ లెక్చరర్స్ అసోసియేషన్ నాయకులు రాంబాబు మాట్లాడుతూ, విద్యార్థులు సూక్ష్మ లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని విజయ తీరాలకు చేరాలని అన్నారు. సృజనాత్మక ఆలోచనలను, పెంపొందించుకోవాలని సూచించారు. ప్రముఖ న్యాయవాది శిరీష మాట్లాడుతూ, విద్యార్థులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, రాజ్యాంగం కల్పించిన విద్యా హక్కులు అమలుకు ఐక్య పోరాటాలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ సెమినార్‌లో జార్జి రెడ్డి పి.డి.ఎస్.యూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు రాము, జార్జి రెడ్డి పి.డి.ఎస్.యూ జిల్లా గర్ల్స్ కన్వీనర్ పైండ్ల శ్యామల , జార్జి రెడ్డి పి.డి.ఎస్.యూ కాలేజ్ కమిటీ నాయకులు, నర్మద, మాన్విత ప్రణవ్, సౌజన్య, సింధు స్వాతి, అలేఖ్య, సంధ్య.తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి ధాన్యం ప్రతి గింజ కొనుగోలు చేయాలి

**కలెక్టర్ అంకిత్ - జిల్లాలో 1.87 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి అంచనా**

**168 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు - సన్న రకం వడ్లకు రూ.500 బోనస్**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు, మార్చి31(మీడియా టుడే):**
యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తూ రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. ఐడిఓసి సమావేశ మందిరంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.జిల్లాలో మొత్తం 1,87,309 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా ఉన్నదని, అందులో సన్న రకం 1,35,365 మెట్రిక్ టన్నులు, దొడ్డు రకం 51,944 మెట్రిక్ టన్నులు ఉన్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో 168 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, అవసరాన్ని బట్టి మరిన్ని కేంద్రాలు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు.రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2389, బి గ్రేడ్‌కు రూ.2369 మద్దతు ధర నిర్ణయించగా, సన్న రకం వడ్లకు అదనంగా రూ.500 బోనస్ ఇవ్వనున్నట్లు వెల్లడించారు.కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు, హమాలీలు ఎండబారకుండా టెంట్లు, షెడ్ నెట్‌లు, తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రద్దీ నివారణకు టోకెన్ వ్యవస్థ అమలు చేయాలని సూచించారు.సరిహద్దు రాష్ట్రాల నుండి అక్రమ ధాన్యం రాకుండా చెక్‌పోస్టుల వద్ద నిఘా పెంచినట్లు తెలిపారు.




కొనుగోలు చేసిన ధాన్యాన్ని అదే రోజు ఆన్‌లైన్ నమోదు చేసి మిల్లులకు తరలించాలని, రవాణాలో జాప్యం లేకుండా చూడాలని ఆదేశించారు.రైతులు ధాన్యం విక్రయానికి వచ్చినప్పుడు ఆధార్, బ్యాంక్ వివరాలు, పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్ తీసుకురావాలని సూచించారు. గన్నీ సంచులు సరిపడా నిల్వలో ఉంచాలని, మాయిశ్చర్ మీటర్లు, తూకపు పరికరాలు సిద్ధంగా ఉంచాలని చెప్పారు.నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, కొత్తగూడెం ఆర్ డి ఓ మధు,పౌర సరఫరాల సంస్థ మేనేజర్ త్రినాధ్ బాబు , పౌర సరఫరాల అధికారి ప్రేమ్ కుమార్ , వ్యవసాయ అధికారి బాబురావు, తూనికలు-కొలతల అధికారి మనోహర్, మార్కెటింగ్ అధికారి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటిని విమర్శిస్తే సహించేది లేదు

**మండల కాంగ్రెస్ అధ్యక్షులు పీరినాకి నవీన్**

**దళిత ఎమ్మెల్యే కడియం కు కౌశిక్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి**




**మణుగూరు,మార్చి31(మీడియా టుడే):**
ప్రజాసేవకె అంకితమై ప్రజా శ్రేయస్సు కోసం పనిచేస్తున్న గౌ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై కేటీఆర్, హరీష్ రావులు చేసిన ఆరోపణలు సరికాదని మండల కాంగ్రెస్ అధ్యక్షులు పీరినాకి నవీన్ అన్నారు.మంగళవారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ,ప్రజాప్రతినిది ని రాజకీయపరంగా ఎదురుకోవాలని తప్ప కుటుంబ సభ్యులను ప్రజాక్షేత్రంలో తీసుకువచ్చి పైషచిక ఆనందం ప్రజల మెప్పు పొందలనే ఆలోచన నీచమైందని అన్నారు.ప్రజలు గెలిపించింది ప్రజా సమస్యల పరిష్కారం కోసమే తప్ప చట్టసభల్లో వ్యక్తిగతంగా కుటుంబ సభ్యులపై ఆరోపణలు చేయడం సరికాదని,చిత్తశుద్ధి ఉంటే ప్రజా సమస్యలపై చట్టసభలో చర్చించాలి తప్ప సిగ్గుమాలిన విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. పాడి కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలు ఉపసంహారించుకోవాలి..మాజీ మంత్రి సీనియర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన పాడి కౌశిక్ రెడ్డి తన స్థాయికి మించి బి ఆర్ ఎస్ నాయకుల మెప్పుకోసం వారిని ప్రసన్నం చేసుకునేందుకు తన తండ్రి వయసులో ఉన్న దళిత నాయకుడు పై వ్యాఖ్యలు చేయడం, సైగలు చేయడం సరైనకాదని ,పద్ధతి కాదు మార్చుకోకపోతే తీవ్ర పరిణమం ఎదురు కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు బోనగిరి శివ సైదులు, సమీతి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, 5వార్డు సభ్యులు కొలపిన్ని మానస మండల నాయకులు తూపుడి శ్రీను, షేక్ అబ్దుల్లా చప్పిడి సుబ్రహ్మణ్యం, బొజ్జ త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

# మదిర బార్ కౌన్సిల్ అధ్యక్షుడు చావాలి రామకృష్ణకు ఘన సన్మానం

**టీవీఎం స్కూల్ వాకర్స్ ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రామరాజుకు సన్మానం**

**మీడియా టుడే మధిర:**
మధిర బార్ కౌన్సిల్ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన చావాలి రామరాజును టివిఎం వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లింగంపల్లి వెంకాయమ్మ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వారు మాట్లాడుతూ పేద ప్రజలకు న్యాయం చేయటానికి ఈ అధ్యక్ష పదవి సువర్ణ అవకాశమని అందుకు ఆ న్యాయవృత్తి పట్ల ఆయన చూపిస్తున్న చొరవ అభినందనీయమన్నారు. మధిర బార్ కౌన్సిల్ అధ్యక్షునిగా ఎన్నుకోవడం సంతోషదాయకమన్నారు. అనంతరం నూతన అధ్యక్షుడు రామరాజు వాకర్ సభ్యులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో



టీవీఎం వాకర్ సభ్యులు పాల్గొని అభినందనలు తెలిపారు

# మహాలక్ష్మి పథకం విజయవంతం

**మహిళలకు భారీ లబ్ధి - కాంగ్రెస్**

**మణుగూరు డిపో పరిధిలో రూ.500 కోట్ల లాభం ... డిపో మేనేజర్ శ్యాంసుందర్.**



**మణుగూరు,మార్చి31(మీడియా టుడే):**
ఇందిరమ్మ రాజ్యంలో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు 10,000 వేల కోట్ల రూపాయల లబ్ధి చేకూరింది... మండలాధ్యక్షుడు పిరునాకి నవీన్ అన్నారు.మణుగూరు డిపో పరిధిలో గల సురక్ష బస్టాండ్ లో మణుగూరు డిపో మేనేజర్ శ్యాంసుందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పదివేల కోట్లు... ప్రయాణ చార్జీలు ఆదా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సమితి సింగారం గ్రామపంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు ,ఉపసర్పంచ్ గాండ్ల సురేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పిరునాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు గార్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు నవీన్ మాట్లాడుతూ,ఇందిరమ్మ రాజ్యంలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ద్వారా తెలంగాణ ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం కింద తెలంగాణ రాష్ట్ర మహిళలకు పదివేల కోట్ల రూపాయల ఆదా జరిగిందని అన్నారు.అలాగే సమితి సింగారం గ్రామపంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ మాట్లాడుతు ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ మహిళా సాధికారికత మరియు మహిళా ఎన్పవర్మెంటుకు కృషి చేస్తుందని, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం మహిళా పక్షపాతి ప్రభుత్వం అని అన్నారు. డిపో మేనేజర్ శ్యాంసుందర్ మాట్లాడుతు మణుగూరు డిపో పరిధిలో మహిళలకు ఆర్టీసీ ప్రయాణం ద్వారా సుమారు 500 కోట్ల రూపాయల ఆదా జరిగిందని అన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకొని తమ యొక్క ఆదాయాన్ని పెంచుకోవాలని అన్నారు.

# మానవత్వానికి మారుపేరు యలమందల జగదీష్

**ఇద్దరు పేద కుటుంబాలకు నెలకు సరిపడ నిత్యవసర సరుకులు పంపిణీ**





**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**
ఖమ్మం : ఇద్దరు పేద కుటుంబాలకు నెలకు సరిపడ నిత్యవసర సరుకులు పంపిణీ చేసి మానవత్వానికి మారుపేరుగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం నగర అధ్యక్షులు అండ్ ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్ నిలిచారు. ఖమ్మం అర్బన్ మండలం కైకొండాయిగూడెం, 1వ డివిజన్ లో మంగళవారం బోడ నాగేశ్వరరావు (చిన్న), బోడ ఉమ అనారోగ్యంతో మరణించి అనాదలుగా మిగిలిన ముగ్గురు పిల్లలు ఉన్న కుటుంబానికి, అదేవిధంగా కొడుకు చనిపోయి అనారోగ్యంతో ఒంటరి జీవితం గడుపుతున్న బొమ్మకంటి బూబమ్మ కుంటుంబానికి, ఇరువురి కుటుంబాలకు నెలకు సరిపడ నిత్యవసర సరుకులు, 25కేజీల బియ్యం, కొంత ధన రూపంలో ఆర్థికసాయం అందించి జగదీష్ మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా యలమందల జగదీష్ మాట్లాడుతూ.. పేదవారికి, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం మానవ ధర్మం అన్నారు.

మానవసేవయే మాధవసేవ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గుర్రం వెంకట్రామయ్య, తుళ్లూరు ప్రసాద్, గుర్రం కృష్ణయ్య, తేజావత్ వీరన్న, గద్దల నాగేశ్వరరావు, తేజావత్ సంఘం, జక్కంపూడి సతీష్, తుళ్లూరు మధు, జగదీష్ యువసైన్యం మంచాల నాగ, తోట సతీష్,
ఆంగోతు కిషోర్, కంచర్ల శేఖర్, పందుల కార్తిక్, ఉప్పెర్ల ఉదయ్, కొండా రాకేష్, బొమ్మకంటి జగదీష్, లింగనబోయిన నవదీప్, మంచాల రాజు, లింగనబోయిన హేమంత్,

మల్లు భరత్, రాగం పండు, వనపర్తి ఉదయ్, తేజావత్ బాలకృష్ణ, కుమ్మరకుంట్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా టీఎన్జీవోస్ కేంద్ర సంఘం

# ప్రమాణ స్వీకారోత్సవం





**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**
ఖమ్మం : ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఏ త్యాగనికైనా సిద్ధమని టీఎన్జీవోస్ అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్ ఎం ముజీబ్ హుస్సేనీ పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ నాంపల్లి లోని టీఎన్జీవో భవన్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రమాణ స్వీకారం చేశారు. టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు గా మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన సంగతి విధితమే. ఈ సందర్బంగా వారు భాద్యతలు స్వీకరించారు. ఈసందర్బంగా రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమానికి హాజరైన ఉద్యోగ సంఘ నాయకులతో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ టీఎన్జీవో సంఘం సంక్షేమం, సమస్యల పరిష్కారించే ఎజెండాతో నిర్మాణమైందని అదే లక్ష్యంతో ఎనిమిది దశబ్దాలుగా నిరంతరం పాటుపడుతోందని చెప్పారు. నూతంగా కార్యవర్గంలోకి వచ్చిన వారు సంఘ నియమావాళికి అనుగుణంగా పనిచేయాలని సూచించారు. తమకు పదవులు ముఖ్యం కాదని, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడమే ఎజెండా అన్నారు. మాపైన నమ్మకముంచి మమ్ముల్ని రెండో పర్యాయం ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు అన్ని జిల్లాల టిఎన్జీవో అధ్యక్ష, కార్యదర్శులకు కేంద్రసంఘం కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.కేంద్ర నాయకత్వాన్ని సన్మానించిన ఖమ్మం నేతలు ఈ సందర్బంగా నూతనంగా ఎన్నికై పదవీ భాద్యతలు స్వీకరించిన జె ఏ సి చైర్మన్, టిఎన్జీస్ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్ ఎం ముజీబ్ హుస్సేనీ, అసోసియేట్ అధ్యక్షులు ముత్యాల సత్యనారాయణ గౌడ్, కోశాధికారి ఉమాదేవి, లను శాలువాలు, పూల, మాలాలతో ఘనంగా సన్మానించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఖమ్మం జిల్లా నిరంతరంగా శ్రమిస్తోందని దీనికి కేంద్ర సంఘం నాయకత్వం సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారని పేర్కొన్నారు, అలాగే ఖమ్మం జిల్లా నుండి కేంద్ర సంఘంలో ప్రతినిధ్యం కల్పించినందుకు కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్ ఎం ముజీబ్ హుస్సేనీ లకు జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో కేంద్ర సంఘం కార్యదర్శి జడ్ ఎస్ జయపాల్, టిఎన్జీవోస్ జిల్లా అసోసియెట్ అధ్యక్షులు కొమరగిరి దుర్గాప్రసాద్,నాయకులు బిట్టా ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.కేంద్ర సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీగా జయపాల్ ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి కేంద్ర సంఘంలోకి తీసుకున్న జడ్ ఎస్ జయపాల్ కు రాష్ట్ర సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ పదవిని కేటాయించారు. ఈ సందర్బంగా అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్ ఎం ముజీబ్ హుస్సేనీ లు జయపాల్ ను ఘనంగా సన్మానించారు. సంఘం ప్రతిష్ట ఇనుమాడించేలా నడుచుకోవాలని ఆకాంక్షించారు ఈసందర్బంగా జయపాల్ మాట్లాడుతూ తనకు పదవి ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తంచేశారు. తనకు కేంద్ర సంఘం లో అవకాశం కలిపించినదుకు అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్ ఎం ముజీబ్ హుస్సేనీ లకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తనపేరు కేంద్ర సంఘానికి ప్రతిపాదించినందుకు ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, అసోసియెట్ అధ్యక్షులు కొమరగిరి దుర్గప్రసాద్, ఇతర సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## డీసీఎంలు ఢీకొని ఇరువురికి గాయాలు



**మర్కుక్ మార్చ్ 31 (మీడియా టుడే)**
డీసీఎంలు ఢి కొన్న సంఘటన సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం గణేష్ పల్లి గ్రామంలో చోటుచేసుకుంది.మసాయి పేట గ్రామానికి చెందిన హరికృష్ణ తన డీసీఎం టి ఎస్ యుఫ్ 0213 లో కోళ్ల దాన తీసుకోని తిగుల్ గ్రామానికి వెళ్ళుతుండగా అందాజా 4 గంటల సమయంలో గణేష్ పల్లి గ్రామానికి రాగానే భువనగిరి నుండి గజ్వేల్ వైపు వస్తున్నా టి ఎస్ 24 టి 1760 నంబర్ గల డీసీఎం డ్రైవర్ తిగుల్ వైపు వెళ్తున్న డీసీఎం ను డి కొట్టాడు.ఈ ఘటనలో ఇరువురికి గాయాలయ్యాయి. గణేష్ పల్లి గ్రామానికి చెందిన వ్యక్తులు పోలీసువారికి సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేయగా ఢీ కొట్టిన డీసీఎం వివరాలు కుర్రు శ్రీనివాస్ బోత్తగట్టూరు గ్రామం తరిగొప్పుల మండలం జనగామ జిల్లాగా గుర్తించారు.ఎస్ఐ దామోదర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## 37 ఏళ్ల సేవా ప్రయాణానికి ఘన ముగింపు

**కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజయ్యకు భావోద్వేగ వీడ్కోలు**



**వరంగల్ జిల్లా బ్యూరో మర్చి 31,మీడియా టుడే**
ఖానాపూర్ మండలం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్‌గా సేవలందించిన వో నపాకల రాజయ్య పదవీ విరమణ సందర్భంగా నిర్వహించిన వీడ్కోలు సభ స్థానిక రైతు వేదికలో ఘనంగా జరిగింది. ఉద్యోగ జీవితాన్ని అంకితభావంతో పూర్తి చేసిన రాజయ్యకు వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, సహచరులు, బంధుమిత్రులు కలిసి ఆత్మీయంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వోలు డాక్టర్ ప్రకాష్, డాక్టర్ కొమురయ్య, ఎంఈఓ, సర్పంచ్ దాసరి రమేష్, వైద్యాధికారులు డాక్టర్ జ్యోతి, డాక్టర్ అరుణ్ కుమార్ జోషి, పల్లె డాక్టర్లు కల్పన, సునీత, హెడ్‌క్వార్టర్ సిబ్బంది, అన్ని సబ్ సెంటర్ల వైద్య సిబ్బంది, ఆశాలు, అలాగే కుటుంబ సభ్యులు, మిత్రులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన అధికారులు ఉద్యోగ జీవితానికి పదవీ విరమణ సహజమని, అయితే సేవా కాలంలో చూపిన నిబద్ధత, క్రమశిక్షణ, ప్రజలతో కలిసిమెలిసి పనిచేసిన తీరు మాత్రమే చిరస్థాయిగా మిగిలిపోతాయని పేర్కొన్నారు. రాజయ్య సేవా దృక్పథం, సహచరులతో సత్సంబంధాలు, విధి నిర్వహణలో చూపిన నిబద్ధత అందరికీ ఆదర్శమని తెలిపారు.వైద్యాధికారి డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ,రాజయ్య ఎంతో సౌమ్య స్వభావం కలిగిన ఉద్యోగి అని, 37 సంవత్సరాల సేవా అనుభవం ఉన్నప్పటికీ ఎప్పుడూ చాలా సరళంగా వ్యవహరించేవారని చెప్పారు. సుమారు రెండు సంవత్సరాల క్రితం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేరిన తర్వాత, అనేక జాతీయ ఆరోగ్య కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని, ముఖ్యంగా కిషోర్ రక్ష వంటి కార్యక్రమాలను విజయవంతంగా ముందుకు నడిపించడంలో విశేష పాత్ర పోషించారని గుర్తు చేశారు.కార్యక్రమంలో పలువురు సహచరులు రాజయ్యతో ఉన్న అనుబంధాన్ని పంచుకుంటూ, ఆయన సేవలను స్మరించుకున్నారు. అనంతరం శాలువా, పుష్పగుచ్ఛాలతో రాజయ్యను ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు.ఉద్యోగ జీవితాన్ని నిబద్ధతతో పూర్తి చేసిన రాజయ్యకు ఈ సభ గుర్తుండిపోయే సన్మాన వేడుకగా నిలిచింది.

## అప్రమత్తతతో దొంగతనాన్ని అడ్డుకున్న మహిళా కార్మికురాలు జీఎం ఎన్. రాధాకృష్ణ ప్రశంసలు

**మందమర్రి / మీడియా టుడే మార్చి 31 2026 :**



సింగరేణి సంస్థ ఆస్తులను కాపాడటంలో అత్యంత అప్రమత్తత, నిజాయితీ ప్రదర్శించిన కేకే ఓపెన్ కాస్ట్ బేస్ వర్క్‌షాప్ జనరల్ అసిస్టెంట్ ఎం. శ్రీలతను మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ప్రత్యేకంగా అభినందించారు.

**సంఘటన వివరాలు:**
మందమర్రి ఏరియాలోని కేకే ఓపెన్ కాస్ట్ బేస్ వర్క్‌షాప్‌లో మొదటి షిఫ్ట్‌లో విధుల్లో ఉన్న ఎం. శ్రీలత, వర్క్‌షాప్‌లోని విలువైన సామాగ్రిని అదే గనిలో ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్న ఓ వ్యక్తి దొంగతనంగా తరలిస్తుండటం గమనించారు. ఏమాత్రం తడబడకుండా ఆమె సదరు వ్యక్తిని పట్టుకొని, వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. ఆమె సమయస్ఫూర్తి వల్ల సంస్థ ఆస్తి చోరీకి గురికాకుండా నివారించబడింది. శ్రీలత ప్రదర్శించిన ధైర్యాన్ని, బాధ్యతాయుత ప్రవర్తనను గుర్తించిన ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ మంగళవారం నాడు తన కార్యాలయంలో ఆమెకు “ప్రశంసా పత్రం” అందజేసి సత్కరించారు.ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సంస్థ పట్ల అంకితభావంతో పనిచేసే ఇలాంటి కార్మికులు అందరికీ ఆదర్శమని కొనియాడారు. విధుల్లో అప్రమత్తంగా ఉండి సంస్థ ఆస్తులను కాపాడటంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రవి,పలువురు అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

# హైడ్రోపోనిక్ గాంజా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్



**రంగారెడ్డి జిల్లా మీడియా టుడే ప్రతినిధి మర్చి31**

బ్యాంకాక్ నుండి హైదరాబాద్ వస్తున్న ఇద్దరు ప్రయాణికులను అదుపులోకి తీసుకున్న డైరెక్టర్ ఆఫ్ రెవిన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు పట్టుబడ్డ నిందితుల వద్ద 24.45 కిలోల హైడ్రోపోనిక్ ( గాంజా) గుర్తించిన డైరెక్టర్ ఆఫ్ రెవిన్యూ ఇంటెలిజెన్స్శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో అనుమానంగా కనిపించడంతో అదుపులోకి తీసుకుని విచారించిన డైరెక్టర్ ఆఫ్ రెవిన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు నిందితుల లగేజీ బ్యాగేజ్ లో ఆకుపచ్చిని రంగులో ప్యాకేట్లు కనిపించాయి వాటిని స్వాధీనం చేసుకుని టెస్ట్ చేయగా హైడ్రోపోనిక్ (గంజా) గా తేలింది హైడ్రోపోనిక్ (గాంజా) స్వాధీనం చేసుకున్న డైరెక్టర్ ఆఫ్ రెవిన్యూ ఇంటెలిజెన్స్ ఆధికారులు విచారణ చేపట్టారు పట్టుబడ్డ హైడ్రోపోనిక్ విలువ 8.9 కోట్లు ఉంటుందని అంచనా వేశారు

# పౌర హక్కుల దినోత్సవం



**రాయికల్-మీడియా టుడే-మార్చి 31:**

రాయికల్ మండలం కిష్టంపేట గ్రామంలో మంగళవారం రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులం పేరుతో వ్యక్తులను తక్కువ చేసి చూడడం, వివక్ష చూపడం, తిట్టడం కొట్టడం లాంటివి నేరంగా పరిగణించబడతాయ ..అందరూ కలిసిమెలిసి జీవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల అంజ గౌడ్, ఆర్ఐ దేవదాస్, అంబేద్కర్ యువజన సంఘ అధ్యక్షులు మారంపల్లి రవి, ఏనుగంటి ప్రవీణ్, మాజీ సర్పంచ్ తంగెళ్ల రమేష్, నరేష్ కుమార్, జీపీఓ అంజలి తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రి ఏరియా సేఫ్టీ ఆఫీసర్ భూశంకరయ్య పదవీ విరమణ

**ఘనంగా వీడ్కోలు పలికిన ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ**



**మందమర్రి/ మీడియా టుడే మార్చి 31 2026:**

సింగరేణి మందమర్రి ఏరియాలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్గా సుదీర్ఘ కాలం సేవలందించిన భూశంకరయ్య మంగళవారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ హాజరై, భూశంకరయ్య దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజినల్ సేఫ్టీ జి.ఎం రఘు కుమార్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జి.ఎమ్ ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ, భూశంకరయ్య తన సుదీర్ఘ సర్వీసులో సంస్థ అభివృద్ధికి, ముఖ్యంగా గనుల్లో భద్రతా ప్రమాణాల పెంపునకు ఎంతో కృషి చేశారని కొనియాడారు. నిబద్ధతతో పనిచేసే అధికారుల వల్లనే సింగరేణి సంస్థ విజయవంతంగా నడుస్తోందని, ఆయన శేష జీవితం ఆయురారోగ్యాలతో గడవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జి.ఎం సేఫ్టీ రఘుకుమార్, ఎస్ ఓటు జిఎం జి.ఎల్. ప్రసాద్, డి.జి.ఎమ్ (పర్సనల్) అశోక్ మాట్లాడుతూ, భూశంకరయ్యతో తమకున్న పని అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. విధి నిర్వహణలో ఆయన కనబరిచిన చొరవ అందరికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. అనంతరం భూశంకరయ్య మాట్లాడుతూ, తన ఉద్యోగ ప్రస్థానంలో సహకరించిన అధికారులకు, తోటి సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జి.ఎం సేఫ్టీ బి.పి.ఏ రీజియన్ రఘు కుమార్, ఎస్.ఓ.టు జి.ఎం జి.ఎల్ ప్రసాద్, డీజీఎం పర్సనల్ అశోక్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణ, అన్ని డిపార్ట్మెంట్ల హెచ్.ఓ.డిలు, జి.ఎమ్ కార్యాలయ సిబ్బంది, ఇతర అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు వీడ్కోలు పలికారు.

# కరీంనగర్ కార్పొరేషన్ లో ఔట్సోర్సింగ్ ఉద్యోగి కుకునూరు స్వామి అవినీతి బాగోతం



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే మార్చి 31**

కరీంనగర్ కార్పొరేషన్ లో గత 15 సంవత్స రాలుగా పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగి ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ కుకునూరు స్వామి అవినీతి బాగోతం ఒక్కొక్కటిగా బయట పడుతోంది. కొత్త పాలకవర్గం సమావేశంలో స్వామి అవినీతి భాగోతం చర్చకు వచ్చినట్టు తెలిసింది. ఇందులో వరుసగా 15 సంవత్సరాలుగా కరీంనగర్లో తిష్ట వేసిన ఒక ఔట్సోర్సింగ్ ఉద్యోగి అయి ఉండి తనకు ఇష్టం వచ్చినట్లు బిల్లులు పెట్టుకోవడం , కార్పొరేషన్ లో ఏదైనా ప్రోగ్రాం జరిగితే పది ఫ్లెక్సీలు ప్రింట్ చేయించి 66 డివిజన్లకు ప్రింట్ చేయించినట్లు బిల్లులు పెట్టుకోవడం , రాష్ట్రంలో ఉన్న ఎన్విరాన్మెంట్ ఇంజనీర్లు అందరికీ 33000 జీతం ఉంటే మన కార్పొరేషన్ లో పనిచేసే స్వామి అదనంగా అందరికంటే ఎక్కువగా 50 వేల జీతం తీసుకోవడం , కరీంనగర్ కార్పొరేషన్ లో ఇద్దరు ఎన్విరాన్మెంట్ ఇంజనీర్లుగా పనిచేస్తుంటే అందులో ఒకరు రమేష్ రెండవ అతను స్వామి రాష్ట్రంలో ఏ కార్పొరేషన్ లో ఏ మున్సిపాలిటీలో గాని ఇద్దరు ఎన్విరాన్మెంట్ ఇంజనీర్లు పనిచేయడం లేదు ఒక్క మన కరీంనగర్ లోనే ఇద్దరు ఎన్విరాన్మెంట్ ఇంజనీర్లు పనిచేస్తున్నారు. దీంతో మన కార్పొరేషన్ నుంచి అదనంగా జీతాలు చెల్లించ వలసి వస్తుంది ., స్వచ్ఛ ఆటో దగ్గర పదివేల నుండి 15 వేల వరకు లంచం తీసుకోవడం , డిఆర్సిసి అతని బామ్మర్ది కి ఇప్పించుకొని ఆటో కార్మికులు తెచ్చిన పేపర్ అట్ట మొదలగు వాటికి తక్కువ డబ్బులు చెల్లిస్తూ ఆటో వాళ్ళను బెదిరించడం , ప్రతి సంవత్సరం స్వచ్ఛ సర్వేక్షన్ పేరిట గత పది , 15 సంవత్సరాల నుండి 20 లక్షల రూపాయలను టెండర్ లేకుండా బినామీ పేర్లతో చిత్రకార్ అనే సంస్థ పేరు మీద ఓచర్ బిల్లు పెట్టుకుంటూ తీసుకోవడం , తెలంగాణ చౌక్ గీతా భవన్ సర్కిల్ నుండి బస్టాండ్ మీదుగా కమాన్ వరకు డివైడర్లకు 30 లక్షల బిల్లు పెట్టుకోవడం . మహా ఇన్ఫ్రా అనే సంస్థకు కరీంనగర్ కార్పొరేషన్ లో ఉన్న కమర్షియల్ వేస్టేజ్ చెత్తను టెండర్ ద్వారా అప్పగించారు కానీ ఆ టెండర్లో కరీంనగర్ కార్పొరేషన్ లో 90 బార్లు ఉన్నట్టుగా చూపించాడు. నిజానికి కరీంనగర్ కార్పొరేషన్ లో అన్ని బార్లు లేవు. చికెన్ వేస్టేజ్ కి ప్రత్యేకంగా వేరే వారికి టెండర్ ఇచ్చారు కానీ మహా ఇన్ఫ్రా సంస్థ వాళ్లకు ఉన్నట్లు చూపించినందుకు కరీంనగర్ లోని ప్రతి షాపుల వద్ద నుండి ఇష్టం వచ్చినట్లు డబ్బులు వసూలు చేస్తున్నారు . అందుకు కారణం ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ స్వామి . స్వచ్ఛ సర్వేక్షన్ అనేది ఏదైనా సంస్థకు టెండర్ ద్వారా ఇస్తే 10 లక్షల వరకు అవుతుంది కానీ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ స్వామి ఎవరికి టెండర్ ఇవ్వకుండా తనే బిల్లులు పెట్టుకుంటూ ప్రతి సంవత్సరం 20 లక్షల రూపా యలు మున్సిపల్ సొమ్మును కాజేస్తూ దుర్వినియోగం చేస్తున్నాడు , స్వామికి ఇస్తున్న జీతం కార్పొరేషన్ లో ముగ్గురు కార్మికులకు వేతనం ఇవ్వవ చ్చు , పదిహేను సంవత్సరాల క్రితం కరీంనగర్ కు వచ్చినప్పుడు స్వామి ఆస్తులు ఎంత ఇప్పుడు మార్చ్ వరకు అతని ఆస్తులు ఎంత కామారెడ్డి లో రెండు బిల్డింగులు , కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో చింతకుంట, కొత్తపెల్లి పోలీస్ స్టేషన్ ఎదురుగా డబల్ స్టోర్ బిల్డింగ్ ఉన్నట్టు బోగట్ట. ఇవన్నీ ఎలా వచ్చాయి ఏసీబీ తో ఎంక్వయిరీ చేయిస్తే అన్ని విష యాలు బయటకు వస్తాయని పలువురు చర్చించుకుంటున్నారు . కరీంనగర్ కార్పొరేషన్ లో డంపింగ్ యార్డ్ నిప్పంటుకొని దట్టమైన పొగలు వస్తుంటే దీనికి బాధ్యత వహించి పరిష్కారం చూపించాల్సిన ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ ఏమీ పట్టించుకోవడం లేదు . విధులు సరిగా నిర్వర్తించకుండా , డ్యూటీకి రాకు ండా బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తున్నాడని పలువు చర్చించు కుం టు న్నారు. కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో నిషేధిత ప్లాస్టిక్ వాడకుండా షాపుల యజమానులపై చర్యలు తీసుకోకుండా వారి దగ్గర నుండి లంచాలు తీసు కుంటూ వారికి జన్మాల విధించకుండా విడిచిపెడుతున్నాడు గతంలో కమిష నర్ శశాంక విధుల్లో ఉన్నప్పుడు స్వచ్ఛ సర్వేక్షన్లు 63 ర్యాంకు వచ్చింది అప్పటి నుండి ఇప్పటివరకు ర్యాంకు పడిపోతూ వస్తుంది అందుకు కారణం స్వామి అని పలువురు చర్చించుకుంటున్నారు. గత పది సంవత్సరాల నుండి స్వచ్ఛ సర్వేక్షన్ పేరిట ఎన్ని లక్షలు ఓచర్లు పెట్టి పేమెంట్లు డ్రా చేశారు వాటి వివ రాలు బయటపెట్టాలి సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ల వద్ద విచ్చల విడిగా ఒక ట్రిప్పుకు 5000 రూపాయలు వసూలు చేసినట్లు తెలిసింది .ప్రజలు ఎన్నిసార్లు సెప్టిక్ ట్యాంక్ క్లీనర్లపై కంప్లైంట్ ఇచ్చిన స్వామి పట్టించుకోలేదు. కారణం వారి వద్ద ముడుపులు దండుకోవడమే.

# రోడ్డు భద్రతపై ప్రతి పౌరుడు అవగాహన కలిగి ఉండాలి

**ఖమ్మంసీపీ సునీల్ దత్**








**నేలకొండపల్లి మార్చి31 మీడియా టుడే**

రోడ్డు భద్రత ప్రతి పౌరుడు అవగాహన కలిగి ఉండాలని తద్వారా ప్రమాదాలకు గురి కాకుండా సేఫ్ గా ఉండొచ్చని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు మంగళవారం స్థానిక మండల కేంద్రంలోని శ్రీకర ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాలను, ప్రాణ నష్టాలను తగ్గించడమే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'ప్రజాపాలన – ప్రగతి' ప్రణాళికలో భాగంగా రహదారి భద్రతపై ప్రతి ఇంటికి సందేశం చేరాలని పిలుపునిచ్చారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, అతివేగం, సెల్ఫోన్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర అలవాట్లను మానుకోవాలని సూచించారు. ప్రమాద బాధితులను ఆదుకునే వారికి ప్రభుత్వం 'రహవీర్' పురస్కారంతో నగదు ప్రోత్సాహకాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఖమ్మం సీపీ, ఏసిపి, ఎస్సై లను శాలువతో ఘనంగా సన్మానించారు ఇతర అనంతరం రహదారిపై వేగ నియంత్రణ సూచిక బోర్డులను ఆయన స్వయంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపి తిరుపతి రెడ్డి, ఎస్ఐ సంతోష్, ఎన్జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి, నేలకొండపల్లి మాజీ ఎంపీపీ రచ్చ నరసింహారావు, ఇంటూరి అశోక్ అనాసాగరం, మోటాపురం బోదులబండ రాయగూడెం గ్రామ సర్పంచ్లు బొడ్డు రాంబాబు, ఏలూరి రామారావు, కట్టెకోల నాగార్జున, బోయిన వేణు, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, నేలకొండపల్లి సొసైటీ మాజీ చైర్మన్ ఆరెకట్ల గురవయ్య, సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు, నంబూరి రామారావు, సర్పంచులు, ఆటో యూనియన్ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**చౌదరి గూడ గ్రామంలో సిసి రోడ్, సీసీ కెమెరాలు ప్రారంభించిన -ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**రంగారెడ్డి జిల్లా మీడియా టుడే ప్రతినిధి మర్చి 31**



గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. మంగళవారం శంషాబాద్ మండల పరిధిలోని చౌదరిగుడా గ్రామంలో 39 లక్షల వ్యయంతో చేపట్టిన సిసి రోడ్డు, సీసీ కెమెరాల ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధికి 39 లక్షల నిధులు మంజూరు చేశానన్నారు. సీసీ రోడ్డు రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి తన్విరాజ్, సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, గ్రామ సర్పంచ్ మల్చలం లక్ష్మీ లింగం, నర్ఖూడ సర్పంచ్ శేఖర్, ఉప సర్పంచ్ ప్రేమ్ రాజ్, వార్డు సభ్యుడు తాళ్ల జయమ్మ, బక్క రాజు, కుమ్మరి అరుణ, మామిళ్ళ కవిత, మల్చలం మోహన్ రావు, మల్చలం మంజుల, పంచాయతీ కార్యదర్శి రమేష్ బాబు, గ్రామ కమిటీ అధ్యక్షులు దేవేందర్, శివాజీ, శ్రీనివాస్ గౌడ్, మల్లేష్, మహేందర్ ముదిరాజ్, ఆనంద్, ఆంజనేయులు,పొగాకు మల్లేష్, ప్రభాకర్, నరేష్, ప్రసాద్, బిక్షపతి, శ్రీనివాస్, మహేష్, మహాత్మ, రమేష్, శ్రీకాంత్, ప్రశాంత్, వివిధ గ్రామ సర్పంచ్లు, ఎంపీటీసీలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్

ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. మంగళవారం శంషాబాద్ మండల పరిధిలోని చౌదరిగుడా గ్రామంలో 39 లక్షల వ్యయంతో చేపట్టిన సిసి రోడ్డు, సీసీ కెమెరాల ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధికి 39 లక్షల నిధులు మంజూరు చేశానన్నారు. సీసీ రోడ్డు రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి తన్విరాజ్, సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, గ్రామ సర్పంచ్ మల్చలం లక్ష్మీ లింగం, నర్ఖూడ సర్పంచ్ శేఖర్, ఉప సర్పంచ్ ప్రేమ్ రాజ్, వార్డు సభ్యుడు తాళ్ల జయమ్మ, బక్క రాజు, కుమ్మరి అరుణ, మామిళ్ళ కవిత, మల్చలం మోహన్ రావు, మల్చలం మంజుల, పంచాయతీ కార్యదర్శి రమేష్ బాబు, గ్రామ కమిటీ అధ్యక్షులు దేవేందర్, శివాజీ, శ్రీనివాస్ గౌడ్, మల్లేష్, మహేందర్ ముదిరాజ్, ఆనంద్, ఆంజనేయులు,పొగాకు మల్లేష్, ప్రభాకర్, నరేష్, ప్రసాద్, బిక్షపతి, శ్రీనివాస్, మహేష్, మహాత్మ, రమేష్, శ్రీకాంత్, ప్రశాంత్, వివిధ గ్రామ సర్పంచ్లు, ఎంపీటీసీలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలాయపాలెంమండలాలలో పర్యటించనున్న మాజీ ఎమ్మెల్యే కందాల నేలకొండపల్లి మండల బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడుఉన్నంబ్రహ్మయ్య



**నేలకొండపల్లి మార్చ్ 31 మీడియా టుడే**
పాలేరు మాజీ శాసనసభ్యుడు కందాళ ఉపేందర్ రెడ్డి నేడు (మంగళవారం) నేలకొండపల్లి. ఖమ్మం రూరల్. తిరుమలాయపాలెం మండలాలలో పర్యటిస్తారని నేలకొండపల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు పున్నం బ్రహ్మయ్య తెలిపారు. ఉదయం11.00 గంటలకు నేలకొండపల్లి మండలంని , పైనంపల్లి దగ్గరలో గల ఎస్ వి ఎస్ ఫంక్షన్ హాల్, శాంతినగర్ లో జరుగు వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదిస్తారని 11.15 నిమిషాలకులనేలకొండపల్లి మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో జరుగు ప్రీ వెడ్డింగ్ కార్యక్రమంలో పాల్గొంటారని. 11.30 30 నిమిషాలకు నేలకొండపల్లి మండలం గువ్వల గూడెం గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శిస్తారని బ్రహ్మయ్య చెప్పారు. 12.30 30 నిమిషాలకు తిరుమలయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శిస్తారని. 1.00 గంటకు తిరుమలయపాలెం మండలంగోల్ తండ గ్రామంలో పలుకుటుంబాలను పరామర్శిస్తారని బ్రహ్మయ్య చెప్పారు. 1.30 నిమిషాలకు తిరుమలయపాలెం మండలం హస్నాబాద్ గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శిస్తారని. రాత్రి8.30 నిమిషాలకు ఖమ్మం రూరల్ మండలం, టి సి వి రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరుగే వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదిస్తారని.కనుక ఆయా గ్రామాల నాయకులు, ప్రజా ప్రతినిధులు.కార్యకర్తలు, అభిమానులు, మీడియా ప్రతినిధులు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బ్రహ్మయ్య కోరారు.

## జ్యోతిరావు పూలే జయంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలి

**కస్తూరి రాములు బహుజన వేదిక రాష్ట్ర కన్వీనర్: కోదాడ,**

**మీడియా టుడే మార్చి 31 కోదాడ,-:**



భారతీయ సామాజిక సంస్కర్త, కుల వివక్ష వ్యతిరేకి, మహిళ విద్యా పితామహుడు జ్యోతిరావు పూలే జయంతిని ఏప్రిల్ 11 న ప్రభుత్వము అధికారికంగా నిర్వహించాలని బహుజన వేదిక రాష్ట్ర కన్వీనర్ కస్తూరి రాములు కోరారు. ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ గురువుగా, మహాత్మాగా గుర్తించిన పూలే నాటి మనువాద సిద్ధాంతానికి వ్యతిరేకంగా పోరాడిన మహాయోధుడు అని కొనియాడారు. బహుజనుల పితామహుడు కొనియాడే పూలేను నేటి తరాలకు ఆదర్శ ప్రాయం కావాలని రాములు ఆకాంక్షించారు.

## ఆద్యాత్మిక మహోత్సవ కార్యక్రమం



**రాయికల్-మీడియా టుడే-మార్చి 31:**
రాయికల్ మండలం రామోజీపేట గ్రామంలో హిందూ సమ్మేళనం సమితి అధ్వర్యంలో మంగళవారం ఆద్యాత్మిక మహోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిలు శ్రీశ్రీశ్రీ విషక తీర్థ స్వామి, ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ్ గోల్కొండ నాగరాజులు భక్తులకు ప్రజలకు ఆద్యాత్మిక అనుభూతిని అందించారు. సామూహిక భజన, మాతలచే గోపూజ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బెజ్జంకి మోహన్, ఉపసర్పంచ్ ఇద్దశీ సుధీర్ రెడ్డి, హిందూ సమ్మేళనం నిర్వాహకులు అయిలేని రాజారెడ్డి, ఆలయ చైర్మన్ కోల రాజు, దుగ్యాల రమాపతి రావు, జక్కుల గురు మల్లారెడ్డి, వేల్పుల స్వామి యాదవ్, హరీష్ రావు, లక్ష్మణ రావు, గుజ్జుల మోహన రెడ్డి, గంగారెడ్డి, సాయికృష్ణ, దీక్ష పరులు ఇద్దశీ తిరుపతి రెడ్డి, పల్లికొండ రవి కిరణ్, అనుమల్ల సత్యనారాయణ, రేవంత్, నాగరాజు, ప్రవీణ్, మహేష్, మల్లయ్య, మల్లారెడ్డి, రాజేందర్, సురేష్ రమేష్ శంకర్ శేఖర్ ముత్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉచితవైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**చారుగుండ్ల ప్రవీణ రాజశేఖర్**


**( మీడియా టుడే గరిడేపల్లి మార్చి 31)**
హుజూర్‌నగర్ ప్రాంత ప్రజలందరూ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని వినియోగించుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి అని స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల ప్రవీణ రాజశేఖర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్వర్గీయ కొత్తా కృష్ణమూర్తి జ్ఞాపకార్థం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 3న హుజూర్‌నగర్ టౌన్ హాల్‌లో యశోద హాస్పిటల్ సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో సుమారు 4 వేల విలువైన పరీక్షలు ఉచితంగా నిర్వహించడంతో పాటు ఈసీజీ , 2డి ఎకో, బీపీ, షుగర్ పరీక్షలు, వైద్యుల సలహాలు మరియు కొంతమందికి ఉచిత మందులు అందించనున్నట్లు పేర్కొన్నారు.హృద్రోగ, ఎముకల, మధుమేహం, మహిళా మరియు సాధారణ వైద్య నిపుణులు సేవలందిస్తారని చెప్పారు. శిబిరానికి హాజరుకావాలనుకునే వారు ముందస్తుగా నమోదు చేసుకోవాలని సూచించారు.

# ఏప్రిల్ 2 నుంచి గ్రామసభలు పెద్ద ఎత్తున నిర్వహించాలి

**ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, జూన్ 2 నుంచి అమలు చేయబోతున్న కొత్త పథకాల గురించి వివరించాలి**

**ప్రజా పాలన -ప్రజా ప్రణాళిక (99 రోజుల కార్యాచరణ ప్రణాళిక) పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**




**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా: మార్చ్ 31**
ప్రజా పాలన -ప్రజా ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2 నుంచి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న గ్రామసభలను పెద్ద ఎత్తున నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం సాయంత్రం ఆయన ప్రజాభవన్ నుంచి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా తదితరులు పాల్గొన్నారు. గ్రామ సభలు నిర్వహించే క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఒకే తరహాలో నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్లను డిప్యూటీ సీఎం ఆదేశించారు. మొదట ముఖ్యమంత్రి సందేశం వినిపించి ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పెద్ద ఎత్తున చదివి వినిపించాలని సూచించారు. రైతు భరోసా లబ్ధిదారుల పేర్లు, 200 యూనిట్ల విచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాను సాధ్యమైనంతవరకు గ్రామ సభలో చదివి వినిపించాలని ఆదేశించారు. ఇప్పటివరకు ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు జూన్ 2 నుంచి అందరికీ జీవిత బీమా అమలు చేయబోతున్న విషయాన్ని వివరించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం ఆ కార్యక్రమంలో భాగంగా మూడు రోజులపాటు గ్లాస్ పాలు, మూడు రోజులపాటు రాగి జావా అందిస్తున్న విషయాన్ని వివరించాలన్నారు. ఇంటర్ కళాశాలల విద్యార్థులకు కొత్తగా మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్న విషయం అందరికీ తెలిసేలా వివరించాలన్నారు. వీటిని వివరించే క్రమంలో సాంస్కృతిక శాఖ, పౌర సంబంధాల శాఖ సహాయ సహకారాలు తీసుకోవాలన్నారు. గ్రామపంచాయతీలకు పెద్ద ఎత్తున నిధులు విడుదల చేస్తున్నాం, గ్రామాల వారిగా విడుదలైన నిధుల వివరాలను అందుబాటులో పెట్టుకుని గ్రామసభ రోజు ఆ గ్రామానికి ఎంత చేరిందో ప్రకటించాలి అన్నారు. ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం అవుతున్న తీరును ఎప్పటికప్పుడు చీఫ్ సెక్రటరీ మరియు ప్రణాళికా శాఖ జిల్లా కలెక్టర్ ల నుంచి సమాచారం సేకరిస్తారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకే పరిమితం కాదు మౌలిక సదుపాయాల అభివృద్ధి, సేవా రంగాన్ని అభివృద్ధి చేస్తూ ముందుకు పోతున్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు.

## నిబందనలు పాటించకపోతే కఠిన చర్యలు



**రాయికల్-మీడియా టుడే-మార్చి 31:**
నిబందనలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై సుధీర్ రావు అన్నారు. రాయికల్ పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద మంగళవారం ఎస్సై సుధీర్ రావు డ్రంకెన్ డ్రైవ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని....మద్యం సేవించి వాహనాలు నడిపితే విలువైన ప్రాణాలు కోల్పోతారని అన్నారు. యువత మాదక ద్రవ్యాలకు, మద్యం లాంటి చెడు వ్యసనాలకు బానిస కావద్దని సూచించారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అర్జున్, సుమన్, తిరుపతి, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల ఆట స్థలాన్ని కాపాడాలని ఎంపీడీవోకు వినతి



**టేక్మాల్: మార్చి 31 (మీడియా టుడే)**
ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని ఆక్రమణల నుంచి కాపాడాలని, కొందరు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా విద్యార్థుల ఆట స్థలాన్ని ఆక్రమిస్తున్నారని చెరువు ముందరి తాండా మాజీ సర్పంచ్ రాంజానాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం టేక్మాల్ ఎంపీడీవో రియాజోద్దీన్ కు వినతి పత్రం ఇచ్చారు. సీఎం తాండాలోని ప్రభుత్వ పాథమిక పాఠశాలకు సంబంధించిన ఆట స్థలం అన్యాక్రంతం కాకుండా తాను సర్పంచ్‌గా పనిచేసిన 2019-2023 సమయంలో కడీలు (ఫినిషింగ్) ఏర్పాటు చేశానని వినతి పత్రంలో తెలిపారు. అయితే ప్రస్తుతం గ్రామంలోని కొందరు వ్యక్తులు ఆ కడ్డీలను తొలగించి పాఠశాల స్థలాన్ని అన్యాయంగా ఆక్రమించుకుంటున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడటంతో పాటు, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు."

## వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స విజయవంతం

**వేములవాడ టౌన్ 31 మార్చి 2026**
వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి వైద్యులు తమ ప్రతిభను చాటుకున్నారు. ఒక క్లిష్టమైన కేసులో అరుదైన మత్తు మందు పద్ధతిని (అనస్థీషియా) ఉపయోగించి 60 ఏళ్ల వృద్ధురాలికి శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు. జగిత్యాల జిల్లాకు చెందిన ఒక 60 ఏళ్ల మహిళ రొమ్ములోని గడ్డ సమస్యతో వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చారు. ఆమె గత కొంతకాలంగా తీవ్రమైన చక్కెర వ్యాధి షుగర్ తో బాధపడుతున్నారు.అంతేకాకుండాఆమెకు నోరు పూర్తిగా తెరవడంలో కూడా ఇబ్బంది ఉండటంతో, సాధారణంగా ఇచ్చే 'జనరల్ అనస్థీషియా' ఇవ్వడం వైద్యులకు సవాలుగా మారింది.సాధారణంగా ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో రోగులను హైదరాబాద్ వంటి నగరాల్లోని పెద్ద ఆసుపత్రులకు రిఫర్ చేస్తుంటారు. అయితే, రోగి పరిస్థితిని గమనించిన సీనియర్ శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ పెంచలయ్య, మత్తు మందు నిపుణులు డాక్టర్ తిరుపతి, డాక్టర్ రాజశ్రీల సలహాతో ఇక్కడే ఆపరేషన్ చేయాలని నిర్ణయించుకున్నారు.

## నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



**రాయికల్-మీడియా టుడే-మార్చి 31:**
పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని మాజీ జడ్పి చైర్పర్సన్ దావ వసంత అన్నారు. రాయికల్ మండలం కిష్టంపేట గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన మామిడి, వరి పంటను మంగళవారం బిఆర్ఎస్ నాయకులతో, రైతులతో కలిసి మాజీ జడ్పి చైర్పర్సన్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దెబ్బతిన్న పంట నష్టాన్ని అధికారులు అంచనా వేసి కాంగ్రెస్ ప్రభుత్వం పంట నష్టపరిహారాన్ని అందజేయాలని రైతుల పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బర్కం మల్లేష్, రూరల్ మండల అధ్యక్షుడు అయిల్నేని ఆనంద్ రావు, నాయకులు చిలక శ్రీనివాస్, ఎండి చాంద్ పాషా, ఆడేపు హరికృష్ణ, బుర్ర ప్రవీణ్ గౌడ్, కోలా రాజకుమార్, బొంతల ఆదిరెడ్డి, బుర్ల రాజు, సామంతుల మల్లయ్య, మారంపల్లి గంగారం, కట్ట సురేష్, జోగినపెల్లి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి స్కూల్స్‌లో యూకేజీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**వేములవాడ టౌన్ మార్చి 31 మార్చి 2026**
వేములవాడ పట్టణంలోని కృష్ణవేణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ నేడు యూకేజీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. చిన్నారుల ఆనందోత్సాహాల మధ్య జరిగిన ఈ వేడుకకు పలువురు ప్రముఖులు హాజరై విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి వేములవాడ పట్టణ సీనియర్ వైద్యురాలు డాక్టర్ పద్మలత శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర సభ్యులు ప్రతాప రామకృష్ణ, వేములవాడ మున్సిపల్ కౌన్సిలర్ కుమ్మరి శంకర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చిన్నారుల భవిష్యత్తు బంగారుమయంగా ఉండాలంటే పాఠశాల దశ నుంచే మంచి పునాది అవసరమని పేర్కొన్నారు. అలాగే, పాఠశాల డైరెక్టర్ సన్నిధి వెంకట కృష్ణ మాట్లాడుతూ, ఈ విద్యాసంస్థలో అభ్యసిస్తున్న విద్యార్థులు విద్యతో పాటు విలువలను కూడా అలవర్చుకొని, భవిష్యత్తులో సమాజానికి ఆదర్శ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో చిన్నారులు గ్రాడ్యుయేషన్ వేషధారణలో ఆకట్టుకోగా, తల్లిదండ్రులు వారి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ వేడుక విజయవంతంగా నిర్వహించినందుకు పాఠశాల ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ గ్రాడ్యుయేషన్ డే వేడుక చిన్నారుల జీవితంలో ఒక మధురమైన జ్ఞాపకంగా నిలిచిపోయింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు త్రివేణి, మాధవి, ప్రశాంతి తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ టౌన్ 31 మార్చి 2026**
వేములవాడ నియోజకవర్గం చందుర్తి మండలం జోగాపూర్ గ్రామానికి చెందిన వట్టెంల మంగవ్వ తీవ్ర అనారోగ్యంతో అత్యవసర చికిత్స అవసరమైన విషయం తెలుసుకున్న వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గారు తక్షణమే స్పందించారునిమ్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి ప్రత్యేక చికిత్స అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వం నుండి 2 లక్షల25 వేల రూపాయల విలువ గల ౹ాజ ను వైద్య ఖర్చుల కోసం వెంటనే మంజూరు చేయించారు.ఈ సహాయం అందించడంతో బాధిత కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



## పర్వీన్ బాబీ బయోపిక్‌లో?

బాలీవుడ్ లెజెండరీ హీరోయిన్ పర్వీన్ బాబీ జీవితం ఆధారంగా బాలీవుడ్‌లో సినిమా రానున్నది. జోయా మెహ్రా తెరకెక్కించనున్న ఈ చిత్రంలో పర్వీన్ బాబీగా త్రిప్తి డిమ్రీ కనిపించనున్నది. పర్వీన్‌బాబీ జీవితంలోని గ్లామర్, వివాదాలు, వ్యక్తిగత పోరాటాలు.. వీటన్నింటినీ సమతుల్యంచేసి, అద్భుతమైన బయోపిక్‌గా ఈ చిత్రాన్ని తెరమీదకు తీసుకురావాలనే ప్రయత్నంలో మేకర్స్ ఉన్నారు. అయితే.. పర్వీన్‌గా త్రిప్తీని ఎంపిక చేయడంపై బాలీవుడ్‌లో పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. గొప్పనటిగా కీర్తింపబడ్డ పర్వీన్‌బాబీ పాత్రకు త్రిప్తి న్యాయం చేయగలదా? అంటూ కొందరు బాహాటంగానే ప్రశ్నిస్తున్నారు. ఈ డిబేట్‌తో సినిమాపై మరింత హైప్ క్రియేటయింది. త్రిప్తి డిమ్రీపై మేకర్స్ మాత్రం పూర్తి నమ్మకంతో ఉన్నారు. త్వరలోనే సినిమా సెట్స్‌కి వెళ్లనుంది.

## యాక్షన్ డ్రామాగా హరుడు




శ్రీసీతారాముల కల్యాణం చూతము రారండి, శివరామరాజు వంటి హిట్ చిత్రాల్లో అలరించారు హీరో వెంకట్. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'హరుడు'. రాజ్ తాళ్లూరి దర్శకుడు. ఈ చిత్రాన్ని మే 8న విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ తెలిపారు. 'మాస్ కమర్షియల్ ఎంటర్‌టైనర్ ఇది. ప్రేక్షకులు కోరుకునే అన్ని అంశాలుంటాయి. హీరో వెంకట్‌కు తెలుగులో కమ్‌బ్యాక్ మూవీ అవుతుంది' అని మేకర్స్ అన్నారు. హెబ్బాపటేల్, సలోని, నటాషా, అలీ, సుమన్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: మని జీన్న, నిర్మాణ సంస్థ: వీఆర్ ఎంటర్‌టైన్‌మెంట్స్, నిర్మాతలు: లక్ష్మణ్‌రావు, ప్రవీణ్ రెడ్డి, కథ, మాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: రాజ్ తాళ్లూరి.

## పడవ ప్రమాదంలో బెంగాలీ నటుడి దుర్మరణం



ప్రముఖ బెంగాలీ నటుడు రాహుల్ అరుణోదయ బెనర్జీ (42) పడవ ప్రమాదంలో దుర్మరణం చెందారు. టెలివిజన్ షో 'భోలే బాబా పర్ కరేగా' చిత్రీకరణలో భాగంగా ఒడిశాలోని తల్సరి బీచ్ వద్ద ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. షూటింగ్ సమయంలో రాహుల్ బెనర్జీ పడవపై నుంచి అదుపు తప్పి సముద్రంలో పడిపోయారు. వెంటనే అప్రమత్తమైన సినిమా యూనిట్ ఆయన్ని ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. ప్రమాద కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు బాలాసోర్ పోలీసులు తెలిపారు.

## జీవితాన్ని ప్రతిబింబించే 'కర్మేని సెల్వం'



'కుటుంబ భావోద్వేగాలతో కూడుకున్న కథ 'కర్మేని సెల్వం'. సంగీత దర్శకునిగా నా కెరీర్‌కి ఈ సినిమా ఓ టర్నింగ్ పాయింట్. ఈ సినిమా మ్యూజిక్ ఇంతబాగా రావడానికి కారణం టీమ్ వర్క్' అని సంగీత దర్శకుడు రామానుజన్ ఎంకే అన్నారు. సముద్రఖని ప్రధాన పాత్రలో రూపొందిన ద్విభాషా చిత్రం 'కర్మేని సెల్వం'. గౌతమ్ వాసుదేవమీనన్ కీలక పాత్ర పోషించారు. రామ్‌చక్రి దర్శకుడు. అరుణ్ రంగరాజులు నిర్మాత. ఏప్రిల్ 3న తెలుగు, తమిళ భాషల్లో సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా ఈ సినిమాకు సంగీత దర్శకత్వం వహించిన రామానుజన్ చిత్ర విశేషాలను వెల్లడించారు. ఇంకా చెబుతూ 'భావోద్వేగపూరితమైన కథలకు సంగీతం అందించడం కష్టం. సముద్రఖని, గౌతమ్ మీనన్, దర్శక,నిర్మాతలు.. ఇలా అందరూ సపోర్ట్ చేయడం వల్లే ఇది సాధ్యమైంది. 'కర్మేని సెల్వం' మనసులకు హత్తుకునే సినిమా. ప్రతి ఒక్కరి జీవితాలను ప్రతిబింబిస్తుంది' అని తెలిపారు రామానుజన్. తెలుగులో ఆనంద్, హ్యాపీడేస్, గోదావరి వంటి ఫీల్‌గుడ్ సినిమాలకు సంగీతం అందించాలనేది తన డ్రీమ్ అని ఈ సందర్భంగా రామానుజన్ చెప్పారు.

## జేజమ్మగా శ్రీలీల?

2009లో 'అరుంధతి'గా బాక్సాఫీస్ వద్ద అనుష్క చేసిన హంగామా అందరికీ తెలిసిందే. అనుష్కను నేటికీ అంతా జేజమ్మ అని ముద్దుగా పిలుచుకుంటారు. ఆమె ఇమేజ్‌పై ఆ పాత్ర ప్రభావం అలాంటిది. సినిమా వచ్చి 17 ఏండ్లయినా గద్వాల్ రాణిగా అనుష్క కనపరచిన రాజసం ఎవరూ మరిచిపోలేదు. అలాంటి ఈ సినిమాను బాలీవుడ్‌లో పునర్నిర్మించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. టాలీవుడ్ ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ నిర్మించనున్న ఈ చిత్రంలో 'అరుంధతి'గా శ్రీలీల నటించనున్నట్టు సోషల్ మీడియాలో వార్తలొస్తున్నాయి. తమిళ దర్శకుడు మోహన్‌రాజాను దర్శకుడిగా పరిశీలిస్తున్నారట. ఇదిలావుంటే.. అసలు జేజమ్మ పాత్రకు శ్రీలీల న్యాయం చేయగలదా? అనే ప్రశ్నలు సోషల్ మీడియాలో ఉత్పన్నమవుతున్నాయి. రీమేక్ చేసే బదులు, సీక్వెల్ చేస్తే బావుంటుందని మరికొందరు నెటిజన్స్ సలహాలు కూడా ఇస్తున్నారు. అసలు ఈ వార్తలో నిజం ఎంతుందో తెలియాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే.



Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103